క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్

23-10-2026

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:16

సంచిక:215

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



డిప్యూటీ సీఎంను కూడా వదల్లే!

పవన్ కళ్యాణ్ కార్యాలయం పేరుతో ఫేక్ వాట్సాప్ ఛానల్

ఏపీ రాజకీయాల్లో కలకలం

సీరియస్ గా దృష్టి పెట్టిన యంత్రాంగం

3లో

గడ్డం పెంచితే సీఎం అయిపోతారా?

కేటీఆర్‌పై అర్వింద్ సెటైర్లు

కేటీఆర్ గడ్డంపై ధర్మపురి అర్వింద్ వ్యంగ్య వ్యాఖ్యలు

2028లో తెలంగాణలో బీజేపీదే అధికారం అంటూ ధీమా

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రహస్య అవగాహన ఉందని ఆరోపణ

రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి తప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వ్యాఖ్య

2లో



కాంగ్రెస్ మార్క్ జాప్యం!

నియామకాలు, నిర్ణయాలు అన్ని..

పదవుల కోసం నేతల ఎదురుచూపు

సమావేశాలతో సరిపెడుతున్న అధిష్టానం

తెలంగాణ కాంగ్రెస్ లో రోజురోజుకు అసంతృప్తి పెరుగుతోంది. నామినేటెడ్ పదవుల భర్తీ, మంత్రివర్గ విస్తరణ, ఎమ్మెల్సీ పదవుల ఎంపిక వంటి విషయంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ తాజాగా సమావేశం అయ్యారు. ఎప్పటి మాదిరిగానే దీనికి కసరత్తు అనే పేరు పెట్టారు. గడువు ముగిసిన కార్పొరేషన్ చైర్మన్ పదవుల రెన్యువల్, త్వరలో ఖాళీ కానున్న గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు, రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను గెలవాలన్న సీఎం ఆదేశాల వరకు అన్ని చర్చలకి పరిమితం అయ్యాయి.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: ఇలా సమావేశాలు ముగిసిన ప్రతిసారి త్వరలోనే నిర్ణయం అనే ప్రకటన తప్ప.. క్షేత్రస్థాయిలో అడుగు ముందుకు పడటం లేదు.

మూడేళ్లు అవుతున్నా..: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతోంది. కానీ పదవుల భర్తీ వ్యవహారం ఎప్పటికీ పరిష్కారం కానీ శాశ్వత సమస్యల మారిపోయింది. నామినేటెడ్ పోస్టుల భర్తీ పై ఇప్పటికే పదుల సంఖ్యలో కమిటీలు, వందల గంటల అంతర్గత చర్చలు జరిగాయి. అధిష్టానం వద్దకు జాబితాలు వెళ్లడం, మళ్లీ వెనక్కి రావడం కామన్ గా మారిపోయింది. పార్టీ కష్టకాలంలో జెండాలు మోసి, కేసులను ఎదుర్కొన్న చాలామంది ద్వితీయ శ్రేణి నాయకులు, ఆశావహులు తమకు ఎప్పుడు న్యాయం జరుగుతుందా

- మిగతా 3వ పేజీలో



కాంగ్రెస్‌కు తప్పిన అపాయం!

ఓటు చోరీ పై హైదరాబాద్ సభ రద్దు

జాతీయ స్థాయి ఆందోళన పేరుతో వ్యూహం

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: జాతీయస్థాయిలో ఓటు చోరీపై కాంగ్రెస్ పార్టీ పోరాట బాట పట్టింది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది. అందులో భాగంగా హైదరాబాదులో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించింది.

కానీ ఉన్నఫలంగా ఆ సభను రద్దు చేసింది. నవంబర్ 1న దేశ రాజధాని ఢిల్లీలో భారీ ఆందోళన చేపట్టాలని ఏఐసీసీ నిర్ణయించింది. అందుకే హైదరాబాదులో జరగాల్సిన రాష్ట్రస్థాయి మహాసభను రద్దు చేసినట్లు చెబుతోంది. జాతీయస్థాయి పోరాటానికి ప్రాధాన్యం ఇస్తూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఢిల్లీ తరలించడానికి

2లో





గులాబీ కాగితాల యుద్ధం!

క్షేత్రస్థాయిలో రాజకీయ పోరాటం వదిలి..

లీగల్ నోటీసులతో సరిపెడుతున్న వైనం

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: తెలంగాణ రాజకీయాల్లో విచిత్ర పరిస్థితులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ప్రతిపక్ష బీఆర్ఎస్ అనుసరిస్తున్న తీరు చర్చకు దారి తీస్తోంది. ప్రధాన ప్రతిపక్షంగా అధికారపక్షంపై క్షేత్రస్థాయిలో పోరాటం చేయాల్సిన ఆ పార్టీ.. కేవలం లీగల్ నోటీసుల ద్వారా అధికార పక్షాన్ని ఇరకాటంలో పెట్టాలని చూడడం విమర్శలకు గురిచేస్తోంది. కొండపోచమ్మ సాగర్ నీళ్ల మళ్లింపు వ్యవహారంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వంటి నేతలకు లీగల్ నోటీసులు జారీ చేయడం ఇందుకు ఉదాహరణ. రాజకీయంగా ఎదుర్కొని

3లో

చల్లారిన కాక్రోచ్!



సెలవులు ప్రకటించుకున్న నాయకులు

అరెస్టులతో బెంబేలు

పట్టించుకోని ప్రకాష్ రాజ్ వంటి ప్రముఖులు

ప్రత్యామ్నాయ వేదికల వైపు జెన్ జీ యువత


క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్: దేశంలో ఉవ్వెత్తున ఎగసి పడింది జనతా కాక్రోచ్ ఉద్యమం. జెన్ జీ ఉద్యమం పతాక స్థాయికి చేరింది. అయితే ఉద్యమంలో వైఫల్యం కనిపిస్తోంది. ఉత్తరాదితో పోల్చితే దక్షిణాదిన జనతా కాక్రోచ్ ఉద్యమం ఆశించిన స్థాయిలో విజయవంతం కాలేదు. మరోవైపు

2లో

‘జగన్- షర్మిల’.. కొత్త వివాదం!

బెంగళూరు ప్యాలెస్‌లో కుమార్తె పెళ్లి కోసం షర్మిల ప్రయత్నం

ఇచ్చేది లేదని తేల్చి చెప్పిన జగన్



క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: తెలుగు రాష్ట్రాల్లోనే వైయస్ రాజశేఖర్ రెడ్డి అతిపెద్ద రాజకీయ కుటుంబం. కానీ ఆయన చనిపోయిన తర్వాత జరిగిన పరిణామాలు.. ఆ కుటుంబాన్ని అడ్డగోలుగా చీల్చాయి. ముఖ్యంగా రాజశేఖర్ రెడ్డి



డిండి నీటి తరలింపుపై అభ్యంతరం..

ఉత్తమ్‌తో పాలమూరు నేతల భేటీ

డిండికి నీళ్లు.. పాలమూరుకు నష్టం వద్దు

నీటి మళ్లింపు ప్రతిపాదనపై ఉత్తమ్‌కు పాలమూరు నేతల వినతి

ప్రస్తుత మార్గంలో సాగునీటి అవసరాలకు ఇబ్బందులు తప్పవని ఆందోళన

డిండికి ప్రత్యామ్నాయ మార్గంలో నీటిని అందించాలని సూచన

అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ

హైదరాబాద్, అక్టోబర్ 22: ఒక ప్రాంతానికి నీటిని అందించే ప్రయత్నంలో మరో ప్రాంతం సాగునీటి ప్రయోజనాలు దెబ్బతినకూడదన్నదే పాలమూరు ప్రజాప్రతినిధుల





కడపలో వైసిపి క్లీన్ బౌల్డ్!

మున్సిపల్ నామినేషన్లలో చేతులెత్తేసిన పార్టీ

ఏడు మున్సిపాలిటీల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు కరువు

పూర్తిగా పట్టు కోల్పోయిన వైనం

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: కడప.. వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి కంచుకోట. అటువంటి కోట క్రమేపి కరిగిపోతోంది.



‘జగన్- షర్మిల’.. కొత్త వివాదం!





పిల్లలు ఇద్దరు ఆస్తి, వ్యక్తిగత వైరంతో విడిపోయారు. రాజకీయంగా ఒకరిని ఒకరు విభేదించుకుంటున్నారు. చివరకు ఎంతలా పరిస్థితి వచ్చింది అంటే.. చెల్లెలు షర్మిలబిడ్డ వివాహాన్ని జగన్ అడ్డుకునే వరకు పరిస్థితి వచ్చింది అంటూ ప్రచారం జరుగుతోంది. జగన్ వ్యతిరేక మీడియాతో పాటు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది.

వచ్చే నెల 25న వివాహం..

షర్మిల కుమార్తె అంజలి రెడ్డి వివాహం నిశ్చయం అయింది. నవంబరు 25న బెంగళూరులోని యలహంక ప్యాలెస్ లో వివాహం చేయాలని నిర్ణయించుకున్నారు. తండ్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో సమకూరిన ఉమ్మడి ఆస్తుల పంపకాల్లో ఈ ప్యాలెస్ ఒకటి అని తెలుస్తోంది. తన వాటా స్థలంలో వివాహం జరుపుకుంటానని తల్లి విజయమ్మ సమక్షంలో షర్మిల కోరినప్పటికీ.. జగన్ మాత్రం కనికరం లేకుండా ఆ ప్యాలెస్ లో పెళ్లి చేయడా నికి వీల్లేదు అంటూ నిరాకరించినట్లు వార్తలు వస్తున్నాయి. మేనకోడలు వివాహానికి శుభలేఖ అందుకోవాల్సిన మేనమామ స్థానంలో ఉండి.. కనీసం ఆస్తి వివాదాలను పక్కనపెట్టి.. శుభకార్యానికి స్థలం ఇవ్వడానికి కూడా ఆయన మనసు ఒప్పుకోకపోవడం తీవ్ర విస్మయానికి గురిచేస్తోంది.

పొలిటికల్ డ్యామేజ్..

జగన్మోహన్ రెడ్డికి పొలిటికల్ గా డ్యామేజ్ జరిగింది షర్మిల వల్ల. అటు ఆస్తి పంపకాల విషయంలో షర్మిలకు అన్యాయం జరిగింది. దీంతో పరస్పరం కోర్టు మెట్లు ఎక్కారు. రాజకీయంగా విభేదించుకున్నారు. షర్మిల ప్రకటనలతో జగన్మోహన్ రెడ్డికి డ్యామేజ్ జరిగింది. ఇంత జరిగాక కూడా వారి వైఖరిలో మార్పు రావడం లేదు. ఇప్పుడు సొంత మేనకోడలి పెళ్లి వేదిక విషయంలో జగన్మోహన్ రెడ్డి అలా వ్యవహరించడం ఏమిటనే ప్రశ్న వినిపిస్తోంది. వాస్తవానికి రాజశేఖర్ రెడ్డి బతికున్నప్పుడు.. తరువాత పిల్లలిద్దరూ చాలా అన్యోన్యంగా గడిపేవారు. అటువంటిది రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత ఆస్తి వివాదాలు కాస్త కుటుంబ విభేదాలకు దారితీసాయి. గతంలో షర్మిల కుమారుడు పెళ్లికి కూడా జగన్ వెళ్ళలేదు. షర్మిలను కలిసి ఎందుకు పెద్దగా ఇష్టపడడం లేదు. ఇప్పుడు ఆమె కుమార్తె వివాహానికి కనీసం వేదిక ఇవ్వకపోవడం అనేది రాజశేఖర్ రెడ్డి అభిమానుల్లో ఒక రకమైన ఆవేదనతో కూడిన బాధ.

గులాబీ కాగితాల యుద్ధం!



(మొదటి పేజీ తరువాయి)

తిప్పి కొట్టాల్సిన చోట... లీగల్ నోటీసుల పేరుతో కాగితాల యుద్ధానికి దిగడం.. ఆ పార్టీ వ్యూహాత్మక తప్పిదానికి నిదర్శనంగా మారుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి.

పోరాటాన్ని వదిలి..

సాధారణంగా రాజకీయాల్లో క్షేత్రస్థాయిలో పోరాటం చేయాలి. రాజకీయ ఆరోపణలు ఎదుర్కొనే విధానంలో కూడా చాలా స్పష్టమైన మార్గం ఉంటుంది. ప్రత్యర్థి ఒక విమర్శ చేసినప్పుడు దమ్ముంటే నిరూపించండి అంటూ సవాల్ విసరడం లేదా వారు చెబుతున్నది అబద్ధమని తిరుగులేని ఆధారాలను మీడియా ముందు పెట్టి.. ప్రజల సమక్షంలోనే దోషులుగా నిలబెట్టడం అసలైన రాజకీయ పోరాటం. కానీ రాజకీయ ఆరోపణలపై లీగల్ నోటీసులు పంపడం వల్ల ప్రజల్లో ఎలాంటి బలమైన సంకేతాలు వెళ్ళవు. ఇంకోవైపు ప్రత్యర్థుల దాడికి సమాధానం చెప్పుకోలేక కోర్టుల వెనుక, చట్టపరమైన డొంక తిరుగుడు మార్గాల వెనుక దాక్కుంటున్నారు అనే భావన కలగక మానదు. దీనివల్ల పొలిటికల్ గా మైలేజ్ రాదు. అంతకుమించి డ్యామేజ్ అన్నట్టు ఉంటుంది పరిస్థితి.

గతంలో కేటీఆర్..

గతంలో గులాబీ పార్టీ అగ్రనేత కేటీఆర్ సైతం ఇదే మాదిరిగా లీగల్ నోటీసుల మార్గాన్ని ఎంచుకొని చేతులు కాల్చుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల దగ్గర నుంచి మొదలుకొని, అమృత్ టెండర్లు, ఫార్ములా ఈ రేసింగ్ వ్యవహారాల వరకు కేంద్ర మంత్రి బండి సంజయ్, సీఎం రేవంత్ రెడ్డి సహా అనేకమందికి ఆయన వరుసగా పరువు నష్టం, లీగల్ నోటీసులు పంపించారు. అయితే ఈ నోటీసులతో విమర్శలు ఆగకపోగా.. ప్రత్యర్థులు గేమ్ ఆన్.. నోటీసులకు భయపడేది లేదు అంటూ తీవ్రంగా విరుచుకుపడ్డారు. కేటీఆర్ పంపిన ఏ ఒక్క లీగల్ నోటీస్ కూడా రాజకీయంగా ఆయనకు ప్రయోజనం చేకూర్చలేదు. ప్రజాక్షేత్రంలో జరగాల్సిన చర్చను న్యాయవాదుల మధ్య జరిగే వ్యవహారంగా మార్చేయడం వల్ల అప్పట్లో కేటీఆర్ పలుమార్లు ఆత్మరక్షణలో పడాల్సి వచ్చింది. లీగల్ నోటీసులు అంటే తప్పించుకునే మార్గం అనే అభిప్రాయం ఉంది. పైగా కేటీఆర్ కు చేదు అనుభవాలు కూడా ఉన్నాయి. వాటి నుంచి గుణపాఠాలు నేర్చుకోకపోవడం అనేది ఆ పార్టీకి నష్టమే. డిజిటల్ మీడియా, సోషల్ నెట్వర్కింగ్ యుగంలో ప్రతి నిమిషం నేరేటివ్ మారిపోతున్న వేళ.. లీగల్ నోటీసులకు వారం రోజులు గడువు ఇవ్వడం.. దానికి ప్రత్యర్థులు కౌంటర్లు ఇవ్వడం అనే ప్రక్రియ చాలా నిస్తేజంగా మారిపోయింది. తాము ఆరోపణలను దీటుగా తిప్పి కొట్టలేకపోతున్నామని అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి నోటీసులను అడ్డం పెట్టుకుంటున్నారని అభిప్రాయం గులాబీ పార్టీ క్యాడర్లో బలపడుతోంది.

12 లక్షల ఎకరాల్లో పంట నష్టం..

గజ్వేల్, అక్టోబర్ 22: పంటలు చేతికొచ్చే సమయంలో రైతులకు నష్టాలు మిగులుతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించడంలేదని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ప్రశ్నించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొని పంటలు ఎండిపోతుంటే రైతులను ఆదుకోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గజ్వేల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో నెలకొన్న వ్యవసాయ సంక్షోభానికి ప్రభుత్వ ముందస్తు ప్రణాళిక లేకపోవడమే కారణమని ఆరోపించారు.

ముందే హెచ్చరించినా పట్టించుకోలేదా?

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశముందని సుమారు పది నెలల ముందే శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు హెచ్చరించారని హరీశ్ రావు గుర్తుచేశారు. పరిస్థితిని ముందుగానే అంచనా వేసి అవసరమైన చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం ఆ దిశగా పనిచేయలేదని మండిపడ్డారు. ఫలితంగా ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 12 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

పత్తి రైతులకు పెట్టుబడులు కూడా రావట్లేదు!

పత్తి సాగు చేసిన రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని హరీశ్ రావు అన్నారు. దిగుబడులు గణనీయంగా పడిపోవడంతో ఎకరానికి రెండు నుంచి మూడు క్వింటాళ్ల పత్తి కూడా వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. ఈ స్థాయిలో దిగుబడి తగ్గితే రైతులు సాగు కోసం పెట్టిన పెట్టుబడులను సైతం తిరిగి పొందలేరని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సుమారు 10 నుంచి 12 లక్షల ఎకరాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు.

గడ్డం పెంచితే సీఎం అయిపోతారా?

నిజామాబాద్, అక్టోబర్ 22: గడ్డం పెరిగినంత మాత్రాన ముఖ్యమంత్రి కుర్చీ దక్కుతుందా? బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా ఆసక్తిని రేపుతున్నాయి. గడ్డం పెంచుకుంటే సీఎం అవుతారని ఎవరో చెప్పడంతోనే కేటీఆర్ ఆ దిశగా వెళ్తున్నారని ఎద్దేవా చేసిన ఆయన.. గడ్డం పెరుగుతుందేమో కానీ ముఖ్యమంత్రి మాత్రం కాలేరని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయంపై తన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై సంచలన ఆరోపణలు

రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల వ్యవహారశైలిపై అర్వింద్ తీవ్ర విమర్శలు చేశారు. రెండు పార్టీలు పరస్పరం సహకరించుకుంటున్నాయని, వాటి మధ్య రాజకీయ పొత్తు కోసం తెరవెనుక చర్చలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ ప్రయత్నాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడ్డుగా ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం రేవంత్ రెడ్డి తీరుపై అసంతృప్తితో ఉందని, బీఆర్ఎస్‌తో అవగాహన కుదుర్చుకుని ఆయనను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అర్వింద్ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలతో రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాలపై మరోసారి చర్చ మొదలైంది.

బీజేపీ సైలెంట్‌గా లేదంటూ..

తెలంగాణలో బీజేపీ రాజకీయంగా నిశ్శబ్దంగా ఉందన్న ప్రచారాన్ని ఎంపీ తోసిపుచ్చారు. పార్టీ తెరవెనుక భవిష్యత్ కార్యాచరణను సిద్ధం చేసుకుంటోందని, సరైన సమయంలో రాజకీయంగా ప్రభావం చూపుతుందని చెప్పారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాషాయ ప్రభంజనం వీస్తుందని, ఇతర పార్టీలతో ఎలాంటి పొత్తు లేకుండానే బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

చల్లారిన కాక్రోచ్!



(మొదటి పేజీ తరువాయి)

కాక్రోచ్ ఉద్యమంలో లోపాలు వెలుగు చూడడం.. ఆపై ఆదరణ తగ్గడం వంటి కారణాలతో నిస్సహాయత కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో జనతా కాక్రోచ్ లీడర్లు దీపావళి వరకు సెలవులు ప్రకటించుకున్నారు. అప్పటివరకు ఎలాంటి ఆందోళనలు చేయబోమని దీపే్కే ప్రకటించారు. ఈ ప్రకటనకు వారి అంతర్గత నిస్సహాయతే ప్రధాన కారణమని స్పష్టమవుతోంది.

ఢిల్లీలో పతాక స్థాయి ఉద్యమం..

దేశంలో భారతీయ జనతా పార్టీ దూకుడుకు కళ్లెం వేయాలని తెరపైకి వచ్చింది జనతా కాక్రోచ్ ఉద్యమం. ఢిల్లీలో పతాక స్థాయిలో ఈ ఉద్యమం ఆందోళన తీవ్రతరం అయింది. కానీ పార్టీ కీలక నాయకులు దాస్, రాంకా లాంటివారు ఊహించని విధంగా జైలు పాలు అయ్యారు. దీంతో క్యాడర్లో ఒక రకమైన నైతిక స్థైర్యం పూర్తిగా దెబ్బతింది. అగ్రనేతల వెంటే ఉండి నడిపించాల్సిన ముఖ్యులు కటకటాల వెనక్కి వెళ్లేసరికి.. రోడ్డెక్కి వారికోసం పోరాడే దిక్కు లేక శ్రేణులంతా ఎవరికి వారు సైలెంట్ అయ్యారు. ఇటువంటి సంక్షోభ సమయంలో పార్టీకి అండగా నిలవాల్సిన ప్రకాష్ రాజ్ వంటి ప్రముఖులు సైతం ఎవరిదారు వారు చూసుకుంటున్నారు. ఏదో ఒక మొక్కుబడి తంతుగా ఒక వీడియోను విడుదల చేసి చేతులు దులుపుకున్నారు.

మారుతున్న ట్రెండ్..

ఒక్క మాటలో చెప్పాలంటే కాక్రోచ్ ఉద్యమం పతాక స్థాయికి చేరింది. కానీ ఇప్పుడు పట్టించుకునే వారు కరువవుతున్నారు. ఒకప్పుడు హడావిడి చేసిన ఈ వర్గాన్ని, దేశంలోని జెన్ జీ యువత ఎప్పుడూ పక్కన పెట్టి విడాకులు ఇచ్చేశారు. మారుతున్న ట్రెండ్స్, యువత ఆలోచన విధానానికి తగినట్టుగా మారలేకపోవడంతో ఆ పార్టీ పూర్తిగా ఐసోలేట్ అయిపోయింది. కాక్రోచ్ జనతా పార్టీ వర్గాలన్నీ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ వంటి ప్రత్యామ్నాయ రాజకీయ శక్తుల అనుబంధ సభ్యులుగా, సానుభూతిపరులుగా మారిపోయారు. తాత్కాలిక హంగామాతో సోషల్ మీడియాలో ట్రెండ్ కావచ్చు కానీ.. గ్రౌండ్ రియాలిటీలో నిలకడలేని ఇలాంటి రాజకీయ ప్రయోగాలు ఎక్కువ కాలం మనుగడ సాధించలేవని మరోసారి అర్థం అవుతుంది. నాయకుల అరెస్టులు, మద్దతుదారుల వెనుకంచతో కాక్రోచ్ జనతా పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. దీపావళి తర్వాత హడావిడి చేద్దామనుకున్న ఆ పార్టీ వ్యూహాలు ఇక పారకపోవచ్చు. ప్రభుత్వం వీరిపై వ్యతిరేకత పెంచడమే కాదు.. ఇదే అదునుగా కఠినంగా వ్యవహరించనుంది.

కాంగ్రెస్‌కు తప్పిన అపాయం!

(మొదటి పేజీ తరువాయి)

ఈ నిర్ణయం తీసుకున్నామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కానీ అసలు కారణం వేరే ఉంది. హైదరాబాదులో సభ జరిపి గులాబీ పార్టీకి అస్త్రం ఇవ్వాలని కాంగ్రెస్ భావించడం లేదు. కాంగ్రెస్కు రాజకీయంగా జరిగే డ్యామేజ్ ఊహించుకొని తన నిర్ణయాన్ని మార్చుకుంది.

తప్పకుండా మైనస్..

ఒకవేళ కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ వేదికగా భారీ బహిరంగ సభను నిర్వహించి.. ఎన్నికల సంఘంతో పాటు ఓటర్ ల జాబితా ప్రత్యేక సవరణపై విమర్శలు చేస్తే అది ఆ పార్టీకి మైనస్ చేకూరుస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి, ఇతర నేతలు వేదికపై నుంచి నిప్పులు చిరిగితే అది ప్రత్యక్షంగా తమ సొంత విజయానికే ఎసరు తెచ్చి పెట్టేది. ఎందుకంటే కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లోనే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు అదే ఎన్నికల వ్యవస్థపై, ఓటర్ల జాబితాల రూపకల్పన పై తాము అధికారంలో ఉన్న గడ్డపైనే సభ పెట్టి సందేహాలు వ్యక్తం చేస్తే.. మీ గెలుపు కూడా దొంగ ఓట్లతోనే వచ్చిందా? మీ ప్రభుత్వం చట్టబద్ధమైనదేనా? అంటూ గులాబీ పార్టీ నిలదీసే అవకాశం కనిపిస్తోంది. ఈ పరిస్థితిని ముందుగానే గమనించిన కాంగ్రెస్ హైదరాబాద్ వేదికగా నిర్వహించ తలపెట్టిన సభను రద్దు చేసింది.

అపనమ్మక ప్రకటన..

హైదరాబాదులో ఇలాంటి నిరసన సభ పెడితే అది తాము సాధించిన చారిత్రక విజయం మీద.. ప్రభుత్వం మీదే సొంతంగా అపనమ్మక ప్రకటన చేసుకున్నట్లు అవుతుందని వ్యూహకర్తలు గుర్తించారు. రాష్ట్ర ప్రజల్లో ప్రభుత్వం పైనే అనుమానాలు పెరిగే ప్రమాదాన్ని పసిగట్టారు. చాలా తెలివిగా, పక్కా ప్లాన్ తో హైదరాబాద్ సభను అటకెక్కించింది కాంగ్రెస్. నిరసన స్వరాన్ని స్థానిక రాజకీయం కాకుండా కేంద్రస్థాయి సమస్యగా మళ్ళించేందుకు ఏఐసీసీ వేదికను ఆసరాగా చేసుకుంది. తద్వారా స్థానిక చర్చను పక్కదారి పట్టించి.. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ సాధించిన గెలుపును ఎవరు ప్రశ్నించకుండా జాగ్రత్త పడింది. ఈ రాజకీయ ముప్పు నుంచి తప్పించుకోవడానికే.. రాష్ట్రంలోని గ్రామస్థాయి సర్పంచులు, వార్డు సభ్యుల నుంచి మొదలుకొని ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎమ్మెల్యేలు, మంత్రుల వరకు అందర్నీ ప్రత్యేక రైలు ద్వారా ఢిల్లీ తరలించే వ్యూహాన్ని రేవంత్ సర్కార్ ఎంచుకుంది. స్థానికంగా జరిగే రాజకీయ విమర్శలకు తావు లేకుండా పార్టీ క్యాడర్ ఢిల్లీకి మళ్లించి.. రాహుల్ గాంధీ, ఖర్గేల సమక్షంలో తమ నిబద్ధతను చాటుకోవడం కోసమే రేవంత్ వ్యూహం మార్చినట్లు అర్థం అవుతోంది.

కడపలో వైసిపి క్లీన్ బౌల్డ్!

ఆ కుటుంబ హవా తగ్గుతోంది. 2024 ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. కేవలం మూడు అసెంబ్లీ స్థానాలకి వైసిపి పరిమితం కావడంతో అక్కడ ఆ కుటుంబ చరిష్మ తగ్గింది అని తేలిపోయింది. కానీ ఇప్పుడు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పూర్తిగా పట్టు కోల్పోయింది. నామినేషన్ల పర్వంలోనే చేతులెత్తేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. జిల్లాలోని మొత్తం మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో ఏడు చోట్ల నామినేషన్లు కూడా వెయ్యలేని పరిస్థితి ఆ పార్టీది. జగన్మోహన్ రెడ్డి ఏకగ్రీవాలు వద్దు అని చెప్పారు.. కానీ సొంత జిల్లాలోనే వైసీపీ నేతలు వెనుకడుగు వేశారు.

ఏకంగా ఏడు చోట్ల..

ఉమ్మడి కడప జిల్లాలో ఎర్రగుంట్ల, రాజంపేట, బద్వేలు, మైదకూరు, జమ్మలమడుగు, రాయచోటి, కమలాపురం వంటి ప్రధాన నియోజకవర్గాల్లో మున్సిపల్ స్థానాల్లో వైసిపి తరుపున పోటీ చేసేందుకు అభ్యర్థులు కరువయ్యారు. ప్రధాన ప్రతిపక్షం ఇన్నిచోట్ల నామినేషన్లు కూడా వెయ్యలేకపోవడం ఇదే మొదటిసారి. దీనిపైనే జోరుగా చర్చ సాగుతోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పది స్థానిక సంస్థల్లో ఏకంగా ఏడు చోట్ల వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు ముందుకు రాలేదు. క్షేత్రస్థాయిలో పట్టుకోల్పోవడం, నాయకులు చేజారిపోవడం, ఓటమి భయంతో క్యాడర్ వెనుకడుగు వేయడంతో ఈ అగమ్య గోచర స్థితికి చేరుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.

అజ్ఞాతంలోకి నేతలు..

కడప మేయర్ అభ్యర్థిగా బండి దీప్తి, పులివెందులలో వైయస్ ప్రమీల దేవి, ప్రొద్దుటూరు నుంచి నరసింహారెడ్డి మినహా మరియు ప్రాంతంలోనూ పెద్దగా నామినేషన్లు పడలేదు. చాలా చోట్ల వైసిపి నేతలు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇలా నామినేషన్లు దాఖలు చేయడంలో పూర్తిగా విఫలమై.. పోటీలో నిలబడే దమ్ము లేక చతికిల పడిన వైసీపీ పెద్దలు.. ఇప్పుడు తమ ఓటమిని కప్పిపుచ్చుకునేందుకు విచిత్రమైన వాదనలను తెరపైకి తెస్తున్నారు. కూటమి ప్రభుత్వం అణచివేస్తోందని.. అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆరోపిస్తున్నారు. ఎన్నికల బహిష్కరణ అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారు. ప్రజల్లో అంతగా సానుకూలత కనిపించకపోవడంతోనే వైసీపీ నాయకుల్లో ఇటువంటి ఆలోచన వచ్చినట్లు స్పష్టంగా అర్థం అవుతుంది.


డిండి నీటి తరలింపుపై అభ్యంతరం..

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన వాదన. డిండి ప్రాజెక్టుకు మహబూబ్‌నగర్ ప్రాంతం నుంచి నీటిని తరలించే అంశంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ప్రతిపాదనను పునఃపరిశీలించి, డిండికి నీటిని అందించేందుకు మరో మార్గాన్ని అన్వేషించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన సమావేశంలో మహబూబ్‌నగర్ ప్రాంతానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీనియర్ నాయకుడు జానారెడ్డితో పాటు స్థానిక ఎమ్మెల్యేలు తమ ప్రాంతానికి సంబంధించిన అంశాలను మంత్రి ముందుంచారు. దాదాపు గంటన్నరపాటు చర్చ సాగింది. డిండి ప్రాజెక్టుకు నీటిని అందించడంపై తమకు వ్యతిరేకత లేదని నేతలు స్పష్టం చేశారు. అయితే, ప్రస్తుతం ప్రతిపాదించిన విధానంలో పాలమూరు ప్రాంతానికి అందుబాటులో ఉన్న నీటి వనరులను మళ్లిస్తే ఇక్కడి ఆయకట్టుపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. ఇప్పటికే సాగునీటిపై ఆధారపడిన రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.డిండి ప్రాజెక్టు అవసరాలను తీర్చడంతోపాటు మహబూబ్‌నగర్ ప్రాంతానికి ఇబ్బందులు కలగకుండా నీటి సరఫరా మార్గాలను పరిశీలించాలని ప్రజాప్రతినిధులు కోరారు. ఒక ప్రాంతానికి ప్రయోజనం చేకూర్చే క్రమంలో మరో ప్రాంతం నష్టపోయే పరిస్థితి రాకుండా ప్రణాళిక రూపొందించాలని అభిప్రాయపడ్డారు. నేతలు ప్రస్తావించిన అంశాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విన్నారు. సంబంధిత అధికారులతో ఈ విషయాన్ని సమగ్రంగా సమీక్షించిన తర్వాత అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాంత ప్రయోజనాలను పరిరక్షించేలా ప్రభుత్వం స్పందిస్తుందని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. డిండి ప్రాజెక్టుకు నీటి సరఫరా, పాలమూరు ఆయకట్టు ప్రయోజనాలు.. ఈ రెండు అంశాల మధ్య సమతుల్యత సాధించే దిశగా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకుంది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణం
శుక్రవారం
23-10-2026
3

కాంగ్రెస్ మార్క్ జాప్యం!



అని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఒకరి వర్గానికి పదవి ఇస్తే మరొకరు అలిగి తిరుగుబాటు చేస్తారన్న అంతర్గత భయాలు, లాబీయింగ్ నడుమ ఒక్క నిర్ణయం తీసుకోవడానికి కూడా అగ్ర నాయకత్వం నెలల తరబడి తట పటాయిస్తోంది. తీవ్ర కాలయాపన చేస్తోంది.

పట్టభద్రుల ఎమ్మెల్సీలపై..

రాష్ట్రంలో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీలకు సంబంధించి ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ పార్టీ తప్పక గెలవాలని సీఎం రేవంత్ గట్టిగానే నిర్దేశిస్తున్నారు. కానీ పార్టీ యంత్రాంగంలో మాత్రం ఆ స్థాయి కదలిక కనిపించడం లేదు. నిరుద్యోగ పట్టభద్రుల్లో ప్రభుత్వం పై ఉన్న అసంతృప్తి, ప్రత్యర్థుల వ్యూహాలకు దీటుగా ఎదుర్కొనే ప్రణాళికలు క్షేత్రస్థాయిలో లేవన్న అభిప్రాయం వినిపిస్తోంది. గవర్నర్ కోటా కింద ఖాళీ కాబోయే ఎమ్మెల్సీ సీట్ల కోసం ఇప్పటి నుంచే డజన్ల కొద్ది సీనియర్లు ఢిల్లీ నుంచి గల్లీ దాకా పైరవీలు చేస్తున్నారు. ఆశావహుల ఒత్తిడి, సమీకరణల చిక్కుముడులతో డెడ్లైన్లు మీద పడుతున్న.. ఏ ఒక్క స్థానాన్ని ఏకాభిప్రాయంతో తేల్చలేని సంక్షోభం స్పష్టంగా కనిపిస్తోంది.

నిర్ణయాలు సరిగ్గా లేక..

కాంగ్రెస్ పార్టీలో ఒక నిర్ణయం సజావుగా తీసుకోలేకపోతున్నారు. ఒక నిర్ణయం తీసుకోవాలంటే వర్కింగ్ ప్రెసిడెంట్లు, మంత్రులు, పీసీసీ చీఫ్, సీఎం.. వీరి ఆమోదం తర్వాత మళ్లీ ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీ, హై కమాండ్ అనుమతులు కావాలని సుదీర్ఘ ప్రక్రియ పార్టీని నిలువునా స్తంభింప చేస్తోంది. అధికారంలో ఉన్నప్పటికీ నిర్ణయాధికారంలో దూకుడు ప్రదర్శించ లేకపోవడం.. ఒక చిన్న కార్పొరేషన్ పోస్టు నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం వరకు ప్రతి అంశాన్ని అపరిస్కృతంగా నాన్చడం కాంగ్రెస్ మార్కు రాజకీయ వైఫల్యంగా కొనసాగుతోంది. ముఖ్యమంత్రితో పాటు టీపీసీసీ చీఫ్ సమావేశాలు ఎన్ని జరిగినా.. ఫలితం మాత్రం ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్నట్టు మారుతోంది. నిర్ణయాలు తీసుకోలేకపోవడమే అసలైన కాంగ్రెస్ సంస్కృతి అని పార్టీ క్యాడర్ నిట్టూర్చుతోంది.

నిరుద్యోగ మహిళలకు ఉచిత శిక్షణ తరగతులు



గండిపేట(క్రైమ్ మిర్రర్): బీసీ ఎస్సీ ఎస్టీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు పలు కోర్సుల్లో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చైతన్య వేదిక అధ్యక్షురాలు కేసు జాత ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. 18 ఏళ్ల నుంచి 35 ఏళ్ల వయసు గల నిరుద్యోగ మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్ లో మూడు నెలలపాటు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. అనుభులైన శిక్షకులచే ఈ శిక్షణ ఇవ్వనున్నారని వెల్లడించారు. నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యే శిక్షణ తరగతుల్లో నేర్చుకొనే ఆసక్తి గల నిరుద్యోగ మహిళలు ముందుగానే తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ తరగతులను కాటేదాన్ బాబుల్ రెడ్డి నగర్ లోని బీసీ ఎస్టీ చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ దేవాలయం సమీపంలో గల కార్యాలయంలో నిర్వహిస్తారన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లు 984 8386491, 7842437240 లలో సంప్రదించాలని ఆమె సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టి చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక సామాజిక, సేవా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఉచితంగా నిరుద్యోగ మహిళలకు అందించే వి శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

డిప్యూటీ సీఎంను కూడా వదల్లే!

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: ఏపీలో మరో భారీ సైబర్ నేరం బయటపడింది. ఏకంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాలయం పేరును దుర్వినియోగం చేస్తూ.. ఫేక్ వాట్సాప్ ఛానల్ నిర్వహిస్తుండటం బయటపడింది. తీవ్ర కళకళ రేపింది. డిప్యూటీ సీఎం, ఆంధ్రప్రదేశ్ పేరుతో నకిలీ ఛానల్ ను క్రియేట్ చేసి.. దాని ద్వారా ప్రజలను పక్కదారి పట్టించేలా తప్పుడు సమాచారాన్ని, అసత్య ప్రచారాలను విస్తృతంగా వ్యాప్తి చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వర్గాలు గుర్తించాయి. ప్రభుత్వ అత్యున్నత కార్యాలయం ముసుగులో జరుగుతున్న ఈ వ్యవహారంపై.. డిప్యూటీ సీఎం కార్యాలయ వర్గాలు తీవ్రంగా స్పందించాయి. ఈ మేరకు ప్రత్యేక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ హెచ్చరికలు జారీ చేశాయి.

గుర్తించిన అధికారులు..

డిప్యూటీ సీఎంవో పేరుతో ఒక వాట్సాప్ ఛానల్ రన్ అవుతుండడాన్ని గుర్తించారు అధికారులు. సదరు నకిలీ వాట్సాప్ ఛానల్ కు ప్రభుత్వం లేదా డిప్యూటీ సీఎం కార్యాలయం తో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయం గుర్తింపును దుర్వినియోగం చేస్తూ.. అసత్య ప్రచారాలను ఒడిగట్టడం తీవ్ర నేరమని.. ఇలాంటి చట్ట వ్యతిరేక చర్యలను ఎంత మాత్రం సహించేది లేదని తేల్చి చెప్పారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడానికి ఉపక్రమించారు. ఇప్పటికే ఎఫ్ఐఆర్ ను నమోదు చేశారు. సోషల్ మీడియాలో విచ్చలవిడిగా సాగుతున్న ఈ ఫేక్ ఛానల్ పట్ల ప్రజలు, నాయకులు, మీడియా అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అధికారుల కీలక ఆదేశాలు..

డిప్యూటీ సీఎంఓ పేరుతో నడుస్తున్న వాట్సాప్ ఛానల్ ను ఎవరు ఫాలో కావద్దని.. దానిలోని సమాచారాన్ని ఇతరులకు షేర్ చేయడం గానీ చేయవద్దని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు డిప్యూటీ సీఎం కార్యాలయ అధికారులు. అధికారిక సమాచారం, తాజా అప్డేట్ల కోసం కేవలం డిప్యూటీ సీఎం గుర్తింపు పొందిన బ్లూ టిక్ ఉన్న అధికారిక సామాజిక మాధ్యమాలు, వెరిఫైడ్ వాట్సాప్ ఛానల్ ను మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని సూచిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి, డిప్యూటీ సీఎం స్థాయి వ్యక్తికి చెందిన కార్యాలయ పేరుతోనే పక్కదారి పట్టించేలా.. వ్యూహాత్మకంగా నకిలీ ఛానల్ నడపడం వెనుక రాజకీయ కుట్ర కోణాలు ఉన్నాయనే కోణంలో సైబర్ క్రైమ్ పోలీసులు విచారణను వేగవంతం చేశారు. డిజిటల్ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నించే సైబర్ నేరగాళ్లను, వారి వెనుక ఉన్న సూత్రధారులకు చట్టం పరిధిలో తగిన బుద్ధి చెబుతామని కూడా అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.



అమిత్ షా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

పేదలకు అల్పాహారం పంపిణీ..



గండిపేట(క్రైమ్ మిర్రర్): కేంద్ర హోంమంత్రి అమిత్ షా జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రాష్ట్రీయ అమిత్ షా యువ సంఘటన ఆధ్వర్యంలో ఆర మైసమ్మ చౌరస్తాలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు విక్రమ్ నాథ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బండ్లగూడ జాగీర్ బీజేపీ అధ్యక్షుడు మహేష్ యాదవ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడు నీరుడు శేఖర్ ముదిరాజ్ హాజరయ్యారు. అమిత్ షా జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సేవా కార్యక్రమంలో పాల్గొని పేదలకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ భద్రత, సమగ్రత పరిరక్షణలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అందిస్తున్న సేవలను ప్రస్తావించారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని సంవత్సరాలు ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా పేదలకు అల్పాహారం పంపిణీ చేయడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నామని నిర్వాహకులు తెలిపారు. సమాజంలోని పేదలు, అవసరమైన వారికి సహాయం అందించే కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ అమిత్ షా యువ సంఘటన ప్రధాన కార్యదర్శి పూనంచంద్, గోపి గౌడ్, మాజీ కార్పొరేటర్ ప్రశాంత్ నాయక్, అభినయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యం

మణికొండలో పట్టభద్రుల ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి: బుద్దోలు శ్రీరాములు



గండిపేట(క్రైమ్ మిర్రర్): హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సామ రామ్మోహన్‌రెడ్డిని గెలిపించడమే లక్ష్యంగా కృషి చేస్తామని మణికొండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుద్దోలు శ్రీరాములు తెలిపారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా డివిజన్ పరిధిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా శంషాబాద్‌లోని మల్లిక కన్వెన్షన్‌లో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్‌రెడ్డి, వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జులు హాజరయ్యారు. ఈ సమావేశంలో మణికొండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుద్దోలు శ్రీరాములు, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకుడు శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుద్దోలు శ్రీరాములు మాట్లాడుతూ.. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మణికొండ డివిజన్‌లో అర్హులైన పట్టభద్రులను గుర్తించి, అత్యధిక సంఖ్యలో ఓటర్లుగా నమోదు చేయించేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తామని తెలిపారు. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో ఓటరు నమోదు కార్యక్రమాలు చేపట్టి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ప్రాధాన్యంపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియకు వచ్చే నెల 6వ తేదీ చివరి గడువుగా ఉందని పేర్కొంటూ, అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. మణికొండ డివిజన్ నుంచి పట్టభద్రుల ఓటరు నమోదును పెంచడంతో పాటు, ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సామ రామ్మోహన్‌రెడ్డికి మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించి, భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తామని శ్రీరాములు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాళ్లగూడ రోడ్డు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

హెచ్‌జీసీఎల్, హెచ్ఎండీపీ అధికారులకు బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు



గండిపేట(క్రైమ్ మిర్రర్): శంషాబాద్ పరిధిలోని రాళ్లగూడ రోడ్డు, డ్రైనేజీ పనులు అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు సంబంధిత అధికారులను కోరారు. కొత్వాల్‌గూడ 119వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొణమొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు హెచ్‌జీసీఎల్ (హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్), హెచ్ఎండీపీ అధికారులను కలిసి సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు చెందిన ఎండీ, చీఫ్ ఇంజినీర్ (సీఈ), డివిజనల్ ఇంజినీర్ (డీఈ) స్థాయి అధికారులకు స్థానికంగా నెలకొన్న పరిస్థితులను వివరించారు. రోడ్డు పనులు పూర్తికాకపోవడం, డ్రైనేజీ వ్యవస్థ అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లారు. రహదారి పరిస్థితి కారణంగా స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డ్రైనేజీ సమస్యతో ప్రజలకు మరిన్ని అవస్థలు కలుగుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు అధికారులకు వివరించారు. అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమస్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి సైతం అధికారులతో మాట్లాడారు. రాళ్లగూడ ప్రాంత ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని రోడ్డు, డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం అధికారుల బాధ్యత అని, రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై నిర్లక్ష్యం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు ప్రజల పక్షాన తమ పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 | శుక్రవారం | 23-10-2026

ఎమ్మెల్సీ ఎన్నికల్లో సామా రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

శంషాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం..శ్రేణులకు మంత్రి శ్రీధర్‌బాబు దిశానిర్దేశం





గండిపేట(క్రైమ్ మిర్రర్): రాబోయే మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సామా రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో విజయం సాధించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శంషాబాద్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, పార్టీ ముఖ్య నాయకులు, జిల్లా కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సామా రామ్మోహన్‌రెడ్డికి పట్టభద్రులు తమ మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతుగా విద్యావంతులు, ఉద్యోగులు కాంగ్రెస్ అభ్యర్థికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల సన్నాహాల్లో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలను, పట్టభద్రులను కలుసుకోవాలని సూచించారు. మండల, డివిజన్ కమిటీలను పటిష్ఠం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ఎన్నికల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేసేందుకు అన్ని స్థాయిల నాయకులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐపీసీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, టి. రామ్మోహన్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, మనోహర్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలాచారి పాల్గొన్నారు. అలాగే మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దారాసింగ్ జాదవ్, పీసీసీ నాయకులు, వివిధ నియోజకవర్గాల ఇన్‌చార్జులు, జిల్లా నాయకులు, మండల, డివిజన్ అధ్యక్షులు, వివిధ కమిటీల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పార్టీ శ్రేణులన్నీ సమష్టిగా పనిచేయాలని సమావేశంలో నాయకులు పిలుపునిచ్చారు. ఓటరు నమోదు నుంచి ఎన్నికల ప్రచారం వరకు ప్రతి దశలోనూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.



సబితా ఇంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన కాటేదాన్ బీఆర్ఎస్ నాయకులు

గండిపేట(క్రైమ్ మిర్రర్): విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పండుగ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ నేతృత్వంలో పార్టీ ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డికి శాలువా కప్పి ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆమెకు హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ.. పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. డివిజన్ పరిధిలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో ముందుకు సాగుతూ పార్టీ బలోపేతానికి, డివిజన్ అభివృద్ధికి మరింత ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. దసరా పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ ఆత్మీయ కార్యక్రమంలో నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తల మధ్య పండుగ సందడి నెలకొంది. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు లక్ష్మీ రాజ్‌తో పాటు ప్రసన్న, పద్మ, పుష్ప, భావన, శంకరమ్మ, లత తదితరులు పాల్గొన్నారు.

విప్లవ వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్‌కు హెచ్ఎండీఏ ఘన నివాళి



హైదరాబాద్(క్రైమ్ మిర్రర్): పేదల కోసం పోరాడిన విప్లవ వీరుడు, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరొందిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో నివాళుల కార్యక్రమాన్ని నిర్వహించారు. అమీర్‌పేటలోని హెచ్ఎండీఏ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ (జనరల్), కార్యదర్శి (ఎఫ్ఏసీ) శ్రీవత్స కోట.. ఇతర ఉన్నతాధికారులు, సిబ్బందితో కలిసి పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పండుగ సాయన్న చేసిన పోరాటాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ప్రజల పక్షాన నిలబడి, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ధైర్యసాహసాలు, ప్రజాసేవ పట్ల నిబద్ధతతో ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేయడం అవసరమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. పండుగ సాయన్న ముదిరాజ్ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆయనకు ఘన నివాళులర్పించారు.

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ డిప్యూటీ మేయర్

గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌ను బండ్లగూడ జాగీర్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. దసరా పండుగను పురస్కరించుకుని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇరువురు కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. విజయదశమి పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ మర్యాదపూర్వక భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది.



రైతులను ఇబ్బందులు పెట్టకుండా పత్తి కొనుగోలు చేయాలి : కలెక్టర్ చంద్రశేఖర్

సలాసర్ బాలాజీ జిన్నింగ్ మిల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

తూకం ధరల్లో తేడా లేకుండా కొనుగోలు చేయాలి

మునుగోడులో ఆకస్మికంగా తనిఖీ



మునుగోడు క్రైమ్ మిర్రర్: పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ చెప్పారు. గురువారం అయన నల్గొండ జిల్లా ,మునుగోడు సమీపం లోని సల్సార్ బాలాజీ జిన్నింగ్ మిల్లులో ఏర్పాటుచేసిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు కేంద్రానికి వచ్చిన పత్తి, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు.సిసిఐ అధికారులు, రైతులు, జిల్లా వ్యవసాయ ,అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి అమ్ముకునేందుకు స్లాట్ బుకింగ్ లో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు.పత్తి తేమ శాతాన్ని పరిశీలించి ఎంత ఉందని అడిగి తెలుసుకున్నారు. కాగా ప్రస్తుతము ప్రైవేట్ జిన్నింగ్ మిల్లులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు మించి కొనుగోలు చేస్తున్నారని, క్వింటాలు పత్తి 9160 రూపాయలకు కొనుగోలు చేయడం జరుగుతున్నదని ప్రైవేట్ వ్యాపారస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రైతుల నుండి అలాగే కొనుగోలు కేంద్రం నిర్వాహకుల నుండి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.తూకం ఎలా చేస్తున్నారని అడుగుతూ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని,సిసిఐ కొనుగోలు కేంద్రం రిజిస్టర్ కు జిన్నింగ్ మిల్లు రిజిస్టర్ కు తేడా ఉండకుండా చూడాలన్నారు. తూకం, ధరల్లో తేడా లేకుండా కొనుగోలు చేయాలని చెప్పారు.పక్కనే ఉన్న పత్తి రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఎక్కడినుండి వచ్చారని?ఎకరాకు ఎన్ని క్వింటాళ్లు వస్తుందని? ప్రస్తుతం గ్రామాలలో భూగర్భ జలాల పరిస్థితి ఎలా ఉందని? గత యాసంగిలో ఎలాంటి పంటలు వేశారని అడిగి తెలుసుకున్నారు. ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రానున్న యాసంగిలో రైతులు నీరు అందుబాటులో ఉన్నచోట వరి వేయకుండా జొన్నలు ,సజ్జలు, పుచ్చకాయ, కూరగాయలు వంటి పంటలను వేసుకోవాలని, సమిష్టి వ్యవసాయం చేసేందుకు ముందుకు వస్తే రైతులు వారి పంటకి తగ్గట్టుగా అమ్ముకునేందుకు జిల్లా యంత్రాంగం తరపున ఏర్పాటు చేస్తామని, ఈ విషయంపై ప్రణాళిక రూపొందించాలని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ను, అలాగే డిసీఓ మమత, మార్కెటింగ్ శాఖ ఏ డి ఛాయాదేవిలను ఆదేశించారు. వేసవిలో రైతులు కూరగాయలు లాంటివి పండిస్తే నిలువ ఉంచుకునేందుకు ఆలోచించాలని ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల గోదాములను మిల్లెట్స్ నిల్వ ఉంచుకునేందుకు సిద్ధం చేయాలని చెప్పారు. అలాగే పంట పండించగానే రైతులు అమ్ముకునే విధంగా వారికి మార్కెటింగ్ అనుసంధానం చేసేలా చూడాలని మార్కెటింగ్ శాఖ ఏడిని ఆదేశించారు. మినుములు, కుసుమ, ఆముదం వంటి పంటలు కూడా పండించేందుకు మునుగోడు ప్రాంతంలో భూములు అనుకూలంగా ఉన్నందున సమిష్టి వ్యవసాయం చేయడం ద్వారా ప్రతి రైతు మార్కెట్ కు వెళ్లకుండా ఉన్నచోటనే అమ్ముకునేందుకు అవకాశం ఉంటుందని, మార్కెట్ ను కల్పించే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. నీరు ఉన్నచోట మిల్లెట్స్ తో పాటు, కూరగాయలు పండించే రైతులకు సబ్సిడీపై బిందు, తుంపర పరికరాలతో పాటు ,విత్తనాలు కూడా సబ్సిడీపై ఇచ్చే ఏర్పాటు చేస్తామని, రైతులు ముందుకు వచ్చి స్వల్ప కాలంలో కాలంలో పండే పంటలు వేసుకోవాలని చెప్పారు. రైతులకు సబ్సిడీపై విత్తనాలు, సౌకర్యాలతో పాటు, మార్కెటింగ్ అనుసంధానం, ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రణాళిక రూపొందించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, మార్కెటింగ్ ఏ డి ఛాయాదేవి, డిసిఓ మమత, సిసిఐ అధికారులు, తదితరులు ఉన్నారు.

వట్టినాగులపల్లిలో ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

గండిపేట(క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్న ముదిరాజ్ పులిబిడ్డ, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరొందిన పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను నార్సింగి సర్కిల్ పరిధిలోని వట్టినాగులపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి, పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు చిగురు బాలరాజ్ ముదిరాజ్, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు బుడాల అరుణ్ ముదిరాజ్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. పండుగ సాయన్న జీవితాన్ని, ఆయన పోరాట స్ఫూర్తిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. సమాజంలో అణగారిన వర్గాల కోసం పోరాడిన వ్యక్తిగా పండుగ సాయన్నకు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. ముదిరాజ్ సమాజ ఐక్యతను చాటడంతో పాటు, పండుగ సాయన్న చరిత్రను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో జయంతి వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు సోమయాల విట్టల్ ముదిరాజ్, బుడాల దర్శన్ ముదిరాజ్, నాకిడీ గండయ్య ముదిరాజ్, మొద్దు శ్రీశైలం ముదిరాజ్, బుడాల రాజు ముదిరాజ్, బుడాల శేఖర్ ముదిరాజ్, మొద్దు ఉదయ్ ముదిరాజ్, బుడాల అరవింద్ ముదిరాజ్, మొద్దు హరీష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిసిన దుడ్డు ఆకాష్

గండిపేట(క్రైమ్ మిర్రర్): సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత తన్నీరు హరీశ్‌రావును దుడ్డు ఆకాష్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగను పురస్కరించుకుని హరీశ్‌రావును కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఈ మర్యాదపూర్వక భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 23-10-2026
5

దసరా వేడుకల్లో వివక్ష వివాదం!!

బీజేపీ మహిళా వార్డు సభ్యురాలి ఫొటో ప్రదర్శించలేదని నేతల అభ్యంతరం

ఉత్సవాల నిర్వహణపై కమలదళం ఆగ్రహం.. విచారణకు డిమాండ్


శ్రీరాముడి ఊరేగింపును నిలిపి రికార్డింగ్ డ్యాన్సులకు ప్రాధాన్యమిచ్చారని ఆరోపణలు

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: మహాదేవపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన దసరా ఉత్సవాలు రాజకీయ వివాదానికి దారితీశాయి. ఉత్సవాల సందర్భంగా గ్రామపంచాయతీకి చెందిన బీజేపీ మహిళా వార్డు సభ్యురాలి ఫొటోను ఏర్పాటు చేసిన స్క్రీన్‌పై ప్రదర్శించలేదని బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రతినిధుల మధ్య పార్టీ ఆధారంగా వివక్ష చూపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎంపీడీవో కార్యాలయానికి బీజేపీ నేతలు

మహిళా వార్డు సభ్యురాలి ఫొటో ప్రదర్శించకపోవడంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసేందుకు బీజేపీ నాయకులు ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లారు. ఎంపీడీవో అందుబాటులో లేకపోవడంతో జూనియర్ అసిస్టెంట్‌కు ఫిర్యాదు అందజేశారు. ఈ ఘటనకు సంబంధించిన వాస్తవాలను వెలికితీసి, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

పండుగ వేడుకల్లో రాజకీయాలెందుకు?



ఈ సందర్భంగా బీజేపీ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ.. దసరా వంటి పవిత్రమైన పండుగలను రాజకీయాలకు అతీతంగా నిర్వహించాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందన్నారు. ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రతినిధులందరికీ సమాన గౌరవం కల్పించాలని పేర్కొన్నారు. ఉత్సవాల నిర్వహణలో పక్షపాతానికి తావుండకూడదని స్పష్టం చేశారు.

శ్రీరాముడి ఊరేగింపునకు నిరీక్షణ.. డ్యాన్సులకు ప్రాధాన్యమా?

దసరా ఉత్సవాల్లో రికార్డింగ్ డ్యాన్సులకు ప్రాధాన్యమిస్తూ హిందూ సంస్కృతి, సంప్రదాయాలకు విరుద్ధంగా కార్యక్రమాలు నిర్వహించారని రాంశెట్టి మనోజ్ ఆరోపించారు. శ్రీరాముడి ఊరేగింపును వేచి ఉంచి, రావణ వధ కార్యక్రమాన్ని మంత్రి సోదరుడి కోసం గంటల తరబడి ఆలస్యం చేశారని విమర్శించారు. అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించేందుకే దేవుడికి సంబంధించిన కార్యక్రమాన్ని ఆలస్యం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, ఈ ఆరోపణలపై ఉత్సవాల నిర్వాహకుల వివరణ అందుబాటులో లేదు.

నిష్పక్షపాత విచారణతోనే వాస్తవాలు వెలుగులోకి

ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులందరికీ సమాన గౌరవం కల్పించాలని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. దసరా ఉత్సవాల నిర్వహణపై వచ్చిన ఆరోపణలపై అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఉత్సవాల నిర్వహణలో నిజంగా ఏమైనా లోపాలు జరిగితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి జనగామ పోచయ్య, మండల ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్ కుమార్, నాయకులు దాడిగేలా వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మంగళపల్లి రైస్ మిల్లులో పీడీఎస్ బియ్యం కలకలం!

న్యూ బన్సల్ రైస్ ఇండస్ట్రీస్‌లో సివిల్ సప్లైస్ ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ తనిఖీలు..

829 బియ్యం బస్తాలు గుర్తింపు విచారణ.

క్రైమ్ మిర్రర్ ప్రతినిధి (రంగారెడ్డి జిల్లా): పేద ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా, సరఫరా చేయాల్సిన బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి, నిల్వ ఉంచుతున్నారనే ఆరోపణలు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మంగళపల్లిలో కలకలం రేపాయి. గ్రామ పరిధిలోని న్యూ బన్సల్ రైస్ ఇండస్ట్రీస్‌లో పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలు, కొనుగోళ్లకు సంబంధించిన ఆరోపణలపై సివిల్ సప్లైస్ ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మిల్లులో, అక్కడికి వచ్చిన లారీలో కలిపి, 829 బియ్యం బస్తాలను గుర్తించినట్లు అధికారుల ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. న్యూ బన్సల్ రైస్ ఇండస్ట్రీస్‌లో, సుమారు 50 కిలోల బరువున్న 677 బియ్యం బస్తాలు, 25 కిలోల బరువున్న 101 బియ్యం బస్తాలు ఉన్నట్లు గుర్తించారు. అక్కడికి వచ్చిన టాటా లారీ టిఎస్-03-యూబి-3399లో, 50 కిలోల బరువున్న మరో 51 బియ్యం బస్తాలను గుర్తించారు. ఈ




బియ్యం నిల్వలు, వాటి కొనుగోలు, సరఫరాకు సంబంధించిన వివరాలను అధికారులు పరిశీలించారు. తనిఖీల సందర్భంగా బియ్యం నమూనాలను సేకరించి, సాంకేతిక అధికారుల ద్వారా పరీక్షించగా, వాటిలో ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ (ఎఫ్ఆర్‌కే) ఉన్నట్లు నిర్ధారణ అయిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. బియ్యం ఎక్కడి నుంచి తీసుకొచ్చారు? వాటి కొనుగోళ్లకు సంబంధించిన పత్రాలు ఏమిటి? సరఫరా వెనుక ఎవరెవరి పాత్ర ఉంది? అనే అంశాలపై అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం. విచారణలో భాగంగా న్యూ బన్సల్ రైస్ ఇండస్ట్రీస్ యజమాని, గీతేష్ బన్సల్ ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం, సిద్దిపేట జిల్లా భూంపల్లి మండలం మోతే గ్రామ పరిధిలోని, భారతి ఇండస్ట్రీస్ నుంచి బియ్యం కొనుగోలు చేసినట్లు వెల్లడైంది. దీనితో సంబంధిత బియ్యం కొనుగోళ్లు, సరఫరాలకు సంబంధించిన పత్రాలను అధికారులు పరిశీలించారు. ఈ వ్యవహారంలో భారతి ఇండస్ట్రీస్ యజమాని కపర్తి నాగభూషణం, బియ్యం సరఫరాకు సంబంధించి పేర్కొన్న శ్రీరామ్ లోహియా తదితరుల పాత్రపైనా విచారణ జరపాలని అధికారులు కోరారు. తెలంగాణ పీడీఎస్ రైస్ (కంట్రోల్)ఆర్డర్, 2016లోని క్లాజ్ 17(ఈ) ఉల్లంఘన జరిగినట్లు ఆరోపిస్తూ, సివిల్ సప్లైస్ శాఖ అధికారులు ఫిర్యాదు చేశారు. సంబంధిత వ్యక్తుల పాత్రను సమగ్రంగా విచారించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం పేదలకు అందించాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడకుండా నిరోధించేందుకు అధికారులు పర్యవేక్షణ చేపడుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, బియ్యం నిల్వలు, కొనుగోళ్లకు సంబంధించిన ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ అనంతరం వాస్తవాలు వెల్లడికావాల్సి ఉంది.

మందమర్రిలో ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

మందమర్రి, అక్టోబర్ 22 (క్రైమ్ మిర్రర్) : తెలంగాణ ప్రజావీరుడుగా, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా ఖ్యాతిగాంచిన పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను గురువారం నాడు మందమర్రిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ పట్టణ కమిటీ అధ్యక్షుడు నెల్లి రాజలింగు, ప్రధాన కార్యదర్శి కట్ల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించి, కేక్ కట్ చేసి సాయన్న స్మృతులను గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పండుగ సాయన్న జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ముదిరాజ్ సమాజానికే కాకుండా తెలంగాణ ప్రజలందరికీ ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు. సమాజంలోని పేద ప్రజల కష్టాలను స్వయంగా గుర్తించి, వారి సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. నిరుపేదల అభ్యున్నతి కోసం ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసి, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన పండుగ



సాయన్న సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముల్కలపెల్లి వెంకటేశ్వర్లు, గనవీన స్వామి, అనవేన శంకర్, మస్కం సతీష్, పిడుగు రాజేందర్, పాతరవేన కుమార్, కందుల ఓదెలు, తొగరి కుమార్, పోలు సంపత్, కుమ్మం రాజేందర్, మల్లేష్, పోలు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



యాసంగిలో తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించాలి

'ఖేత్ బచావో అభియాన్'లో మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదా నాయక్

నూతనకల్‌క్రైమ్ మిర్రర్: రైతులు ప్రకృతి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, భూసార పరిరక్షణకు ప్రాధాన్యతనివ్వాలని మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదా నాయక్ సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమాన్ని గురువారం మండలంలోని దిరిశనపల్లి రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు భూసార పరిరక్షణ, నీటి సంరక్షణ, ఎరువుల సమర్థ వినియోగం, సుస్థిర వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ధీరావత్ సైదా నాయక్ మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు భూమి సారవంతంగా ఉండాలంటే రైతులు ఇప్పటి నుంచే భూసార పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రసాయన ఎరువులను సమతుల్యంగా వినియోగిస్తూ, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలని తెలిపారు. వ్యవసాయంలో నీటి వృథాను అరికట్టి, అందుబాటులో ఉన్న వనరులను



సమర్థంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

యాసంగిలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత

రాబోయే యాసంగి సీజన్‌లో అధిక నీటి అవసరమయ్యే వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను రైతులు పరిశీలించాలని సూచించారు. పెసర, మినుము, అలసంద, వేరుశనగ వంటి పంటల సాగుతో నీటి వినియోగాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. స్థానిక పరిస్థితులు, నేల స్వభావం, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల ఎంపిక చేసుకోవాలని తెలిపారు. అలాగే, నీటి పొదుపు కోసం తుంపర్ల సేద్యం, బిందు సేద్యం వంటి ఆధునిక నీటిపారుదల పద్ధతులను అవలంబించాలని సూచించారు. భూసారాన్ని కాపాడుకుంటూ, సాగు ఖర్చులను తగ్గించుకొని, దీర్ఘకాలికంగా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునేందుకు రైతులు సుస్థిర వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్యవసాయానికి సంబంధించిన పలు అంశాలపై అవగాహన పొందారు.



ఐకమత్యానికి ప్రతీకగా అలయ్ బలయ్ కార్యక్రమం

బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో సామాజిక సమైక్యతకు పిలుపు

గండిపేటక్రైమ్ మిర్రర్: రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, సామాజిక సమైక్యతను చాటే లక్ష్యంతో నిర్వహిస్తున్న అలయ్ బలయ్ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు. దసరా, విజయదశమి పండుగ అనంతరం నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా భిన్న రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, సామాజిక వర్గాలు, మతాల మధ్య స్నేహభావం, సోదరభావం పెంపొందించడమే ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు. గత 27 సంవత్సరాలుగా కొనసాగుతున్న అలయ్ బలయ్ కార్యక్రమం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. రాజకీయ అభిప్రాయాలు వేరైనా, సామాజిక వర్గాలు భిన్నమైనా సమాజ సేవ, సామాజిక న్యాయం, ప్రజా అభివృద్ధి అనే లక్ష్యాలు అందరికీ ఒక్కటేననే సందేశాన్ని ఈ కార్యక్రమం అందిస్తోంది. బండారు దత్తాత్రేయ కుమార్తె, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి విజయలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించబడింది. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, నాయకులు పాల్గొని సామాజిక ఐక్యత ఆవశ్యకతను చాటారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ--గోషామహల్ జిల్లా ఇన్‌చార్జి వై. శ్రీధర్ పాల్గొన్నారు. అలయ్ బలయ్ వంటి కార్యక్రమాలు సమాజంలోని భిన్న వర్గాల మధ్య పరస్పర గౌరవం, స్నేహసంబంధాలను బలోపేతం చేయడానికి దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. మన దారులు వేరైనా.. మన గమ్యం ఒక్కటే.. అదే సమాజ సేవ, సామాజిక న్యాయం, ప్రజా అభివృద్ధి అనే సందేశంతో అలయ్ బలయ్ కార్యక్రమం సామాజిక ఐక్యతకు వేదికగా నిలుస్తోంది.

చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శంకర్‌పల్లి కాంగ్రెస్ నాయకులు



క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : చేవెళ్ల మున్సిపాలిటీ చైర్‌పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా వారికి హృదయపూర్వక శంకర్‌పల్లి సొసైటీ చైర్మన్ బొల్లారం వెంకట్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీవీఆర్ ఆగిరెడ్డి, మోకిల పీఏసీఎస్ చైర్మన్ గౌండ్ర సత్యం, గోపులారం మాజీ సర్పంచ్ పొడువు శ్రీనివాస్, మోకిల సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా ఇండియన్ ఆయిల్ 61వ ఆవిర్భావ దినోత్సవం

కష్టమర్లే దేవుళ్లు.. నాణ్యమైన సేవలే మా లక్ష్యం: తీగల గిరిధర్ రెడ్డి

నూతనకల్:క్రైమ్ మిర్రర్: మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ ఇండేన్ గ్యాస్ కార్యాలయం సమీపంలో ఇండియన్ ఆయిల్ 61వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ తీగల గిరిధర్ రెడ్డి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విలువలతో కూడిన సేవలను అందించడాన్ని తాము అత్యంత ప్రాధాన్యతగా భావిస్తామని పేర్కొన్నారు. కస్టమర్లను దేవుళ్లతో సమానంగా భావిస్తూ, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నిరంతరం సేవలు అందిస్తామని అన్నారు. వినియోగదారుల సంతృప్తే తమకు ముఖ్యమని, వారి ఆదరణతోనే సంస్థ అభివృద్ధి సాధిస్తోందని తెలిపారు.ఇండియన్ ఆయిల్ సంస్థ మరిన్ని సంవత్సరాలు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 శుక్రవారం 23-10-2026



వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి

గండిపేట(క్రైమ్ మిర్రర్): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ పరిపాలనా భవనంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి, పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య పాల్గొని సాయన్న చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సి.హెచ్. విద్యాసాగర్, ఇతర అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

వస్తాకొండూరు శివారులో రాతి తవ్వకాల దుమారం!

సర్వే నంబర్ 401లో భారీ తవ్వకాలు.. జనగామ వైపు టిప్పర్ల పరుగులు!

అనుమతులు ఉన్నాయా? అక్రమ తవ్వకాలా? మైనింగ్, రెవెన్యూ అధికారులకు సవాల్‌గా మారిన వ్యవహారం!



క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- హిటాచీలతో రాళ్ల తవ్వకాలు.. పదుల సంఖ్యలో టిప్పర్లతో రవాణా.. అయినా అనుమతులపై స్పష్టత ఏదీ? యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వస్తాకొండూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 401లో జరుగుతున్నట్లు సమాచారం అందుతున్న భారీ రాతి తవ్వకాలు ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. రాత్రింబవళ్లు తవ్వకాలు సాగుతున్నాయన్న సమాచారం నేపథ్యంలో సంబంధిత శాఖల పర్యవేక్షణపై ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

"రాతి సంపద తరలింపునకు అనుమతులున్నాయా"?

సర్వే నంబర్ 401లో రాళ్లను తవ్వి టిప్పర్ల ద్వారా జనగామ వైపు తరలిస్తున్నట్లు స్థానికంగా సమాచారం వినిపిస్తోంది. అయితే ఈ తవ్వకాలకు మైనింగ్ శాఖ అనుమతులు ఉన్నాయా? రవాణాకు అవసరమైన పత్రాలు ఉన్నాయా? అనుమతించిన పరిమితుల్లోనే తవ్వకాలు జరుగుతున్నాయా? అనే అంశాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. అనుమతుల వివరాలను వెల్లడించి ప్రజల్లో నెలకొన్న సందేహాలకు అధికారులు తెరదించాల్సిన అవసరం ఉంది.

"భారీ టిప్పర్లతో రోడ్లకు ముప్పు.. దుమ్ముతో ప్రజలకు ఇబ్బందులు"!

భారీ వాహనాల రాకపోకలతో గ్రామీణ రహదారులు దెబ్బతినే ప్రమాదం ఉందని, దుమ్ము ధూళితో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రాతి తవ్వకాల వల్ల పర్యావరణానికి ఎలాంటి ప్రభావం కలుగుతోంది? నిబంధనల ప్రకారం రక్షణ చర్యలు చేపడుతున్నారా? అన్న అంశాలపై కూడా పరిశీలన అవసరం.

"మైనింగ్, రెవెన్యూ శాఖలు ఏం చేస్తున్నాయి"?

భారీ స్థాయిలో తవ్వకాలు, రవాణా జరుగుతున్నట్లు సమాచారం వెలువడుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. సర్వే నంబర్ 401లో తవ్వకాల అనుమతులు, రవాణా పత్రాలు, నిబంధనల అమలును పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ తవ్వకాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. అనుమతులతోనే తవ్వకాలు సాగుతున్నట్లయితే ఆ వివరాలను ప్రజలకు తెలియజేయాలి. వస్తాకొండూరు శివారులో రాతి తవ్వకాలపై అధికారులు ఎప్పుడు స్పందిస్తారు? క్షేత్రస్థాయి తనిఖీలు ఎప్పుడు చేపడతారు?



తెలంగాణ పోరాట యోధుడికి నీరాజనం

పొద్దుటూరు గ్రామంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న శంకర్ పల్లి పి.ఏ.సీ.ఎస్ చైర్మన్ బొల్లారం వెంకట్ రెడ్డి

దొరల గుండెల్లో నిద్రపోయిన వీరుడు పండుగల సాయన్న – సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహ

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : తెలంగాణ గడ్డ మీద దొరల అహంకారాన్ని, భూస్వాముల దోపిడీని ఎదిరించి నిలబడిన మహా యోధుడు, బహుజన వీరుడు, ముదిరాజ్ బిడ్డ పండగల సాయన్న జయంతి వేడుకలను శంకర్ పల్లి మండలం పొద్దుటూరు గ్రామంలో గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామం మొత్తం కదిలి వచ్చి సాయన్నకు నీరాజనం పలికింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శంకర్ పల్లి పి.ఏ.సీ.ఎస్ చైర్మన్ బొల్లారం వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటు గ్రామ సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహ, ఉప సర్పంచ్ కావేలి గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కటిక శ్రీనివాస్, వార్డు సభ్యులు ఏనుగు నరేందర్ రెడ్డి, కోటి ప్రశాంత్, ఉమ్మెత్తల శ్వేత, వినోద్ కుమార్, నట్టల అనిత, రమేష్, కావేలి తిరుపతి రెడ్డి, గ్రామ పెద్దలు కావేలి జంగారెడ్డి, పులకండ్ల రఘుపతి రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.ఉదయం 9 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు పండగల సాయన్న చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లతో, కోలాటాలతో సాయన్నకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం అందరూ కలిసి సాయన్న అమర్ రహే అంటూ నినాదాలు



చేశారు.

పి.ఏ.సీ.ఎస్ చైర్మన్ బొల్లారం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ:

"తెలంగాణ చరిత్రలో పండగల సాయన్న పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది. నిజాం కాలంలో దొరలు, భూస్వాములు పేద ప్రజలను పీడిస్తున్న సమయంలో వారికి అండగా నిలబడి తిరుగుబాటు చేసిన గొప్ప యోధుడు సాయన్న. ఆయన తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారు. సాయన్న లాంటి యోధుల త్యాగాల వల్లే నేడు తెలంగాణలో మనం స్వేచ్ఛగా బతుకుతున్నాం. నేటి యువత సాయన్న పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం సాయన్న జయంతిని అధికారికంగా జరుపుతుండటం గర్వకారణం. పొద్దుటూరు గ్రామం ఇలా ఐక్యంగా జయంతి జరుపుకోవడం చాలా గొప్ప విషయం" అని అన్నారు.

సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహ మాట్లాడుతూ:

"దొరల గుండెల్లో నిద్రపోయిన వీరుడు పండుగల సాయన్న. దొరలను చూస్తేనే ప్రజలు భయపడే రోజుల్లో, దొరల గడీలపై దాడి చేసి పేదల పక్షాన నిలబడ్డ ధీరుడు సాయన్న. ఆయన ముదిరాజ్ సమాజం గర్వించదగ్గ బిడ్డ మాత్రమే కాదు, యావత్ తెలంగాణ జాతి గర్వించదగ్గ వీరుడు. ఆయన జయంతిని మా గ్రామ పంచాయతీలో ఘనంగా నిర్వహించుకోవడం మాకు గర్వకారణం. సాయన్న ఆశయాలను, ఆయన పోరాట స్ఫూర్తిని మా గ్రామ యువతకు తెలియజేస్తాం. ప్రతి ఏటా ఇదే విధంగా ఘనంగా నిర్వహిస్తాం" అని ఉద్వేగంగా మాట్లాడారు.

ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ

"పండగల సాయన్న తెలంగాణ బహుజన చరిత్రకు ప్రతీక. ఆయన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి. ఆయన త్యాగాన్ని నేటి తరానికి తెలియజేయాలి. పొద్దుటూరు గ్రామం ఎప్పుడూ ఐక్యంగా ఉంటుంది, ఇలాంటి మహనీయుల జయంతులను కలిసికట్టుగా జరుపుకుంటుంది" అని అన్నారు.ఈ కార్యక్రమం పొద్దుటూరు గ్రామ ఐక్యతకు, బహుజన చైతన్యానికి నిదర్శనంగా నిలిచిందని గ్రామ పెద్దలు కొనియాడారు. చివరగా జై తెలంగాణ, జై సాయన్న, జై ముదిరాజ్ అంటూ నినాదాలతో వేడుకలు ముగిశాయి.

10 కోట్ల ప్రజాధనం నీటిపాలు.. లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీలో హెచ్ఎండీఏ రోడ్ల దగా!

ప్రారంభంలో పక్కాగా సాంకేతిక పద్ధతులు.. ఇప్పుడు గాలికి వదిలేసిన వైనం!

ఎం-30 కాంక్రీట్, ప్లాస్టిక్ కవర్లు, మట్టి క్యూరింగ్ ఏమైనట్లు?

14 రోజుల నిబంధన తుంగలో.. 5 రోజులకే భారీ వాహనాల రాకపోకలు!

విజిలెన్స్ కన్నుకప్పి కాంట్రాక్టర్ల చేతివాటం.. ఇప్పుడే తేలుతున్న పగుళ్లు!

గండిపేట (క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పూర్తిగా లోపించినట్లు స్పష్టమవుతోంది. స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ప్రత్యేక చొరవతో కాలనీలో మౌలిక వసతుల కల్పన నిమిత్తం ప్రభుత్వం హెచ్ఎండీఏ (ఎవీనూ) ద్వారా ఏకంగా రూ. 10 కోట్ల భారీ బడ్జెట్‌ను మంజూరు చేసింది. ఈ నిధులతో లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. అయితే, పనుల ప్రారంభంలో అనుసరించిన నిబంధనలు, అధికారిక ఇంజనీరింగ్ మార్గదర్శకాలు రోజులు గడుస్తున్న కొద్దీ క్షేత్రస్థాయిలో పూర్తిగా ఉల్లంఘనకు గురవుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.పనులు ప్రారంభించిన తొలినాళ్లలో హెచ్ఎండీఏ ఇంజనీరింగ్ సిబ్బంది, ఏఈ మరియు విజిలెన్స్ యంత్రాంగం క్షేత్రస్థాయిలో ఉండి ప్రతి దశనూ పకడ్బందీగా పరిశీలించింది. ఇంజనీరింగ్ నిబంధనల ప్రకారం రోడ్డును ముందుగా కట్ చేసి, సగం మేర తవ్వి బాగా తొక్కి చదును (కాంపాక్షన్) చేసేవారు. ఆ తర్వాత కంకర వేసి దాని నాణ్యతను క్షేత్రస్థాయిలో పరీక్షించేవారు. ఎం-10 గ్రేడ్ పరిశీలన పూర్తయ్యాక,



దానిపైన ఎం-30 గ్రేడ్ కంకర వేసి, కింద ప్లాస్టిక్ కవర్ పరచి, ఆపై పటిష్టమైన ఎం-30 కాంక్రీట్ వేసి రోడ్డు నిర్మాణం చేపడేవారు. మరుసటి రోజే ప్రత్యేకంగా కూలీలను పెట్టి మట్టితో పటిష్టమైన పాదులు కట్టించి, నీరు నిల్వ ఉండేలా వాటర్ క్యూరింగ్ నిర్వహించాల్సిన నిబంధన ఉంది. తొలి దశలో ప్రతి ప్రక్రియనూ అధికారులు స్వయంగా పర్యవేక్షించి రోడ్డు మందాన్ని, కాంక్రీట్ నాణ్యతను నిర్ధారించారు.కానీ, కాలక్రమేణా ఆ నిబంధనల అమలులో తీవ్రమైన అలసత్వం చోటుచేసుకుంది. ప్రస్తుతం లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రధాన రహదారులపై అప్పట్లో పాటించిన సాంకేతిక ప్రమాణాల ఆనవాళ్లు కనీసం కనిపించని దుస్థితి నెలకొంది. సీసీ రోడ్డు వేసిన తర్వాత ఇంజనీరింగ్ మార్గదర్శకాల ప్రకారం కనీసం 14 నుండి 15 రోజుల పాటు మట్టితో పాదులు చేసి నీరు నింపాల్సి ఉండగా, ఆ ప్రాథమిక ప్రక్రియను పూర్తిగా విస్మరించారు. కేవలం ఉదయం, సాయంత్రం ఏదో మొక్కుబడిగా రోడ్డుపై నీళ్లు చల్లేసి చేతులు దులుపుకుంటున్నారు. మట్టి పాదులు కట్టి నీళ్లు నిలిపే బాధ్యతను కాంట్రాక్టర్ విస్మరించినప్పటికీ, దానిని నిలువరించాల్సిన బాధ్యత కలిగిన అధికార యంత్రాంగం మౌనం వహించడం గమనార్హం.మరోవైపు, కాంక్రీట్ పూర్తిగా గట్టిపడేందుకు (సెట్టింగ్ టైమ్) అవసరమైన కనీస సమయం ఇవ్వకుండా, కేవలం 4 నుండి 5 రోజుల్లోనే రోడ్డును భారీ వాహనాల రాకపోకలకు తెరిచేస్తున్నారు. దీనివల్ల కాలనీ గుండా వెళ్లే




భారీ లారీలు, వాణిజ్య ఆటోలు, ఇతర బరువైన వాహనాల రాకపోకల వల్ల నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లపై ఇప్పుడే పెద్ద ఎత్తున పగుళ్లు (క్రాక్స్) ఏర్పడుతున్నాయి. హెచ్ఎండీఏ నిర్దేశిత ప్రమాణాలకు విరుద్ధంగా కాంట్రాక్టర్లు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నా, ఒకప్పుడు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసిన విజిలెన్స్ మరియు ఇంజనీరింగ్ అధికారులు ఇప్పుడు అడ్రస్ లేకుండాపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రజాధనంతో చేపడుతున్న ఈ హెచ్ఎండీఏ రోడ్ల నిర్మాణంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సాంకేతిక నిపుణులతో సమగ్ర విచారణ జరిపించాలని, నాణ్యతా లోపాలకు బాధ్యులైన కాంట్రాక్టర్లపై మరియు విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలకు ఘన నివాళి

క్రైమ్ మిర్రర్,మంగపేట: పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగపేట మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం మంగపేట పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై తెలంగాణ సెంటర్ వరకు అక్కడి నుండి వై జంక్షన్ వరకు నిర్వహించారు.మంగపేట ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు.ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. దేశ భద్రత, ప్రజల సంక్షేమం కోసం పోలీసులు అందిస్తున్న సేవలు మరువలేనివని పేర్కొన్నారు.క్యాండిల్ ర్యాలీ ద్వారా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేయాలనే సందేశాన్ని అందించారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఇతరులు పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు.

విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యం: నరేందర్

నూతనకల్ క్రైమ్ మిర్రర్): నూతనకల్ మండల కేంద్రంలో గురువారం స్వేరోస్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, సమానత్వం, సామాజిక చైతన్యం వంటి అంశాల ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా స్వేరోస్ ప్రతినిధి కందుకూరి నరేందర్ మాట్లాడుతూ.. విద్య ద్వారానే సమాజంలో సమూల మార్పు



సాధ్యమని విశ్వసించిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరోస్ సంఘాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తూ, వారి ప్రతిభను ప్రపంచస్థాయికి తీసుకెళ్లేందుకు స్వేరోస్ సంఘం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ప్రతి శనివారం నిర్వహించే ప్రేరణ కార్యక్రమం ద్వారా గత వారంలో జరిగిన సంఘటనలను సమీక్షిస్తూ, స్వేరోస్ సభ్యుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా స్వేరోస్ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.విద్యతోనే వ్యక్తిగత అభివృద్ధితోపాటు సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 23-10-2026
7

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి..

అర్హులైన పేదలకు న్యాయం చేయాలి

కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్, వామపక్ష పార్టీల మహాధర్నా.. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నేతల ఆగ్రహం..





ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన పేదలకు న్యాయం చేయాలని, లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీల ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు. ఈ మహాధర్నాకు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా బీఆర్ఎస్, వామపక్ష పార్టీల నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీలో చేరితే లేదా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుంటేనే సంక్షేమ పథకాలు అందుతాయన్న ధోరణితో అధికార పార్టీ వ్యవహరిస్తోందని నాయకులు విమర్శించారు. సంక్షేమ పథకాలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం సరికాదని, అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ పథకాల అమలులో అన్ని వర్గాల అర్హులకు ప్రాధాన్యత కల్పించిందని నాయకులు గుర్తుచేశారు. గతంలో అనుసరించిన పారదర్శక విధానాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అమలు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను తప్పనిసరిగా గ్రామసభల ద్వారానే చేపట్టాలని స్పష్టం చేశారు.

మహాధర్నాలో ప్రధాన డిమాండ్లు..

- ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత లబ్ధిదారులను గ్రామసభల ద్వారానే ఎంపిక చేయాలి.
- తక్షణమే ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి.
- గతంలో ఇందిరా ఆవాస్ యోజన, ఆర్సీహెచ్ పథకాల కింద మంజూరై, బిల్లులు అందక అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్లకు వెంటనే బిల్లులు మంజూరు చేయాలి.
- మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పెండింగ్ ఫైనల్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి.
- అర్హులైన పేదల వివరాలతో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం
- మహాధర్నాలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులకు వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వివిధ గ్రామాలు, మండలాల వారీగా అర్హులైనప్పటికీ ఇళ్లు మంజూరు కాని పేద లబ్ధిదారుల ఫొటోలు, వివరాలను సేకరించి ప్రదర్శించారు.
- ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తాతా మధుసూదన్ గారి అధ్యక్షతన బీఆర్ఎస్, వామపక్ష పార్టీల నాయకులు సంయుక్తంగా ర్యాలీగా జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామాల వారీగా అర్హులైన పేద లబ్ధిదారుల వివరాలను, వారి ఫొటోలతో సహా వినతిపత్రానికి జతచేసి అందజేశారు. అర్హత ఉన్నప్పటికీ ఇళ్లు మంజూరు కాని ప్రతి పేద కుటుంబానికి న్యాయం చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు.
- గ్రామపంచాయతీల్లో తప్పనిసరిగా గ్రామసభలు నిర్వహించి, ప్రజల సమక్షంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా నిజమైన నిరుపేదలకు ఇళ్లను మంజూరు చేయాలని, గతంలో ఇళ్లు మంజూరై బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులకు తక్షణమే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ మహాధర్నాలో బీఆర్ఎస్, వామపక్ష పార్టీల నాయకులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అర్హులైన ఇళ్ల లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జాతీయ స్థాయి పోటీల్లో భారతీనగర్ క్రీడాకారుల సత్తా

95 ఏళ్ల వయస్సులోనూ బంగారు పతకం

క్రీడాకారులను అభినందించిన ఆదర్శ్ రెడ్డి



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 22: జాతీయ స్థాయి వెటరన్స్ అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు సాధించి భారతీనగర్ డివిజన్‌కు గర్వకారణంగా నిలిచిన క్రీడాకారులను పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి అభినందించారు.
కోయంబత్తూరులోని నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన 5వ వెటరన్స్ స్పోర్ట్స్ అథ్లెటిక్స్ అండ్ గణేష్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన క్రీడాకారులను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. 35 నుంచి 95 సంవత్సరాల వయస్సు గల క్రీడాకారులు పాల్గొన్న ఈ జాతీయ స్థాయి పోటీల్లో పరుగు పందెం, హైజంప్, షాట్‌పుట్, హామర్ త్రో, డిస్కస్ త్రో, వాకింగ్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వెంకట్ రామయ్య (95) హామర్ త్రోలో బంగారు పతకం సాధించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శామ్యూల్ (85) హామర్ త్రోలో రజత పతకం సాధించారు. దేవేంద్రా చారి హామర్ త్రోలో, బలయ్య డిస్కస్ త్రోలో, పాటి సత్యనారాయణ వాకింగ్ విభాగంలో, సంధ్య (45) షాట్‌పుట్‌లో కాంస్య పతకాలు సాధించారు. అదేవిధంగా సీహెచ్ రాములు, స్వర్ణ, బలరాజ్, సరిత తదితరులు వివిధ అథ్లెటిక్స్ విభాగాల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా వెన్నవరం ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడలకు వయస్సు అడ్డంకి కాదని, ఆసక్తి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే ఏ వయస్సులోనైనా విజయాలు సాధించవచ్చని అన్నారు. 95 ఏళ్ల వయస్సులో వెంకట్ రామయ్య బంగారు పతకం సాధించడం యువతతో పాటు అన్ని వయస్సుల వారికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించి భారతీనగర్ డివిజన్‌కు మంచి పేరు తీసుకొచ్చిన క్రీడాకారులందరికీ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సీనియర్ సిటిజన్లు క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ఆరోగ్యకరమైన జీవనశైలికి, సమాజానికి స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

ప్రజాస్వామ్య బలోపేతానికి పట్టభద్రులు భాగస్వాములు కావాలి

బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు



ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: నేలకొండపల్లి మండల కేంద్రం లో ఈ రోజు ఖమ్మం--నల్గొండ--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు భాగస్వామి కావాలని భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. బీజేపీ ఆధ్వర్యంలో నేలకొండపల్లిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటు నమోదు ఆవశ్యకతను వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకులను ఎన్నుకోవడంలో ప్రతి ఓటు ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులైన పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఎంతో అవసరమన్నారు. సమాజ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే సమర్థవంతమైన నాయకులను ఎన్నుకోవాలంటే అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని తెలిపారు. మండలంలోని అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని, ఎవరూ తమ విలువైన ఓటు హక్కును నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. పట్టభద్రుల ఓటు నమోదు ద్వారా విద్యావంతులకు ప్రజాస్వామ్య వ్యవస్థలో తమ అభిప్రాయాన్ని తెలియజేసే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన పట్టభద్రులు సంబంధిత నిబంధనల ప్రకారం ఓటు నమోదు చేసుకోవడంతో పాటు, తమకు తెలిసిన ఇతర పట్టభద్రులకు కూడా ఈ విషయాన్ని తెలియజేసి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాకుండా బాధ్యత కూడా అని, దేశ అభివృద్ధి పట్ల బాధ్యత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సుధాకర్ సూచించారు. సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు మన్నే కృష్ణారావు, కార్యక్రమ మండల కో-కన్వీనర్ సయ్యద్ మోహినుద్దీన్, మండల సోషల్ మీడియా కన్వీనర్ కందరబోయిన గోపి పాల్గొన్నారు.



ప్రమాదం అని తెలిసి...నిర్లక్ష్యమా..?

మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు మండల కేంద్రంలో 1వ వార్డులో వాటర్ పైప్ లైన్ మరమ్మత్తుల కోసం తీసిన గోతిని అలా వదిలేశారు.పని పూర్తి అయ్యిందా లేదా అనేది ప్రజలకు అర్థం కాని పరిస్థితి నెలకొంది.రాత్రి వేళల్లో ప్రమాదకరంగా ఉందని, మూలమలుపు,చిన్న పిల్లలు ఆటలాడుతూ అందులో పడిపోయి ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని వెంటనే సమస్యను పరిష్కరించాలని కాలని వాసులు అధికారులను వేడుకుంటున్నారు.



నార్సింగి సర్కిల్‌లో అభివృద్ధి పనులపై కమిషనర్ సృజన క్షేత్రస్థాయి పరిశీలన

పనులు వేగవంతం చేయాలి.. నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దని అధికారులకు ఆదేశాలు

గండిపేట(క్రైమ్ మిర్రర్): నార్సింగి సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న రహదారులు, ఫుట్‌పాత్‌లు, పార్కుల అభివృద్ధి, సెంట్రల్ మీడియన్ గోడ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. జోనల్ కమిషనర్ నారాయణ, డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి, ఈఈ శిరీష తదితర అధికారులతో కలిసి కమిషనర్ పలు ప్రాంతాలను సందర్శించారు. పనుల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. చిత్రపురి కాలనీలో నిర్మాణంలో ఉన్న మోడల్ రోడ్డు పనులను కమిషనర్ పరిశీలించారు. సుమారు కిలోమీటరు మేర రహదారికి ఆనుకుని చేపడుతున్న ఫుట్‌పాత్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పాదచారులకు ఇబ్బందులు కలగకుండా ఫుట్‌పాత్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నార్సింగిలో వరలక్ష్మి టిఫిన్స్ సమీపంలో జరుగుతున్న పార్కు అభివృద్ధి పనులను కూడా కమిషనర్ పరిశీలించారు. పార్కు పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్థానికులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా అభివృద్ధి పనులు చేపట్టాలని పేర్కొన్నారు.

నార్సింగి సర్కిల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణపై కమిషనర్ ప్రత్యేకంగా సమీక్షించారు. రోడ్లు, వీధులు, పరిసర ప్రాంతాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని పారిశుధ్య సిబ్బందికి ఆదేశించారు. చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. పాత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి వైఎస్ఆర్ విగ్రహం వరకు సెంట్రల్ మీడియన్‌లో చేపడుతున్న ఆర్సీసీ గోడ నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి, నాణ్యతలో రాజీ పడకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులన్నీ నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సృజన అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పారిశుధ్య నిర్వహణకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ నారాయణ, డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి, ఈఈ శిరీష, డీఈలు కార్తిక్, అన్వేష్ రెడ్డి, ఏఐ సంతోష్, శానిటరీ ఇన్స్పెక్టర్ లచ్చిరామ్, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తగూడెంలో ఘనంగా దుర్గామాత నిమజ్జన కార్యక్రమం

క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కొత్తగూడెం గ్రామంలో శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా గురువారం అమ్మవారి నిమజ్జన కార్యక్రమాన్ని సరళ మైసమ్మ ఆలయం దగ్గర ఘనంగా నిర్వహించారు.గ్రామ ప్రజలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు. గ్రామ ప్రజల సహకారం, యువత ఐక్యత, భక్తుల భాగస్వామ్యంతో నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు సహకరించిన గ్రామ ప్రజలకు, దాతలకు, యువతకు, భక్తులందరికీ శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. అమ్మవారి ఆశీస్సులతో కొత్తగూడెం గ్రామం సుఖసంతోషాలతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో అభివృద్ధి చెందాలని కమిటీ ఆకాంక్షించింది. శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ -- కొత్తగూడెం.




క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 | శుక్రవారం | 23-10-2026


భవిష్యత్తులో వ్యవసాయానికే పెద్దపీట

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ఆచితూచి సాగు చేయాలి.. ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలి

రైతే రాజు.. రైతుల చెంతకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకెళ్లడమే లక్ష్యం

వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





గండిపేట(క్రైమ్ మిర్రర్): భవిష్యత్తులో వ్యవసాయ రంగానిదే కీలక పాత్ర అని, రైతే రాజు అనే నమ్మకంతో వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు సవాలుగా మారుతున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, రానున్న నెలల్లో తాగునీటి సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉన్నందున నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వీలైనంత వరకు ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో రైతు పొలాల్లోకి ఆవిష్కరణలు (ఇన్నోవేషన్ టు ఇంపాక్ట్ ప్రోగ్రామ్)ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఖేత్ బచావో అభియాన్ కూడా విస్తృత స్థాయిలో రైతులకు చేరువ కావాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో జరుగుతున్న పరిశోధనల ఫలాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇంకా పూర్తిస్థాయిలో రైతులకు చేరడం లేదని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ లోటుపాట్లను అధిగమించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని చెప్పారు. రసాయన ఎరువుల వినియోగాన్ని, ముఖ్యంగా యూరియా వాడకాన్ని తగ్గించి భూమి సారాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా రైతులు మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్న నిపుణులు సైతం గ్రామాలకు వచ్చి వ్యవసాయం చేసేందుకు ఆసక్తి చూపుతున్నారని మంత్రి తెలిపారు. దీనిని బట్టి భవిష్యత్తులో వ్యవసాయ రంగానికి మరింత ప్రాధాన్యం పెరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవసాయ రంగానికి సహాయ సహకారాలు అందిస్తున్నారని, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాల ద్వారా రైతులకు అండగా నిలుస్తున్నారని వివరించారు. విశ్వవిద్యాలయం గత రెండేళ్లుగా ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య నాయకత్వంలో ప్రగతి దిశగా సాగుతోందని మంత్రి అభినందించారు. విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న బోధనా సిబ్బంది నియామకాలు, పీజీ, పీహెచ్‌డీ విద్యార్థుల స్టైఫండ్ పెంపు అంశాలను సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపకులపతి అల్దాస్ జానయ్య మాట్లాడుతూ, తన రెండేళ్ల పదవీకాలంలో విశ్వవిద్యాలయంలో చేపట్టిన సంస్కరణలను వివరించారు. విద్యార్థులకు సీట్ల సంఖ్య పెంచడం, ఫీజులు తగ్గించడం, కొత్త కళాశాలలు ఏర్పాటు చేయడం, కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం వంటి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వ్యవసాయ కూలీల పిల్లలకు 15 శాతం సీట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు సుమారు 3.20 లక్షల మంది రైతులను విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు నేరుగా కలిశారని జానయ్య తెలిపారు. పరిశోధనల ఫలితాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత ఎక్కువ మంది రైతులకు చేరువ చేయాలనే లక్ష్యంతో 'రైతు పొలాల్లోకి ఆవిష్కరణలు' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. రానున్న రెండేళ్లలో ఈ కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో అమలు చేస్తామని, విశ్వవిద్యాలయ ర్యాంకును మొదటి పది స్థానాల్లో నిలిపేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న బోధనా సిబ్బంది పోస్టుల భర్తీకి త్వరగా అనుమతులు ఇవ్వాలని, పీజీ, పీహెచ్‌డీ విద్యార్థుల స్టైఫండ్ పెంపునకు ఆమోదం తెలపాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఉపకులపతి కోరారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పంటల మార్పిడిని ప్రోత్సహించాలని, చిరుధాన్యాలు, పప్పు దినుసులు, నూనె గింజల సాగుపై రైతులు దృష్టి సారించాలని ఐసీఏఆర్ సంస్థల ఉన్నతాధికారులు సూచించారు. నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులు, నేల స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుని పంటలను ఎంపిక చేసుకోవడం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 'రైతు పొలాల్లోకి ఆవిష్కరణలు' కార్యక్రమ కరపత్రాన్ని, విశ్వవిద్యాలయం రెండేళ్ల ప్రగతిని వివరించే వీడియోను విడుదల చేశారు. పలువురు రైతులకు పప్పుధాన్యాల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నార్మ్ సంచాలకులు ఆర్.ఎం. సుందరం, ఇక్రిసాట్ శాస్త్రవేత్త హరికిషన్, క్రీడా శాస్త్రవేత్త మారుతి, ఐఐఎంఆర్ సంచాలకులు తారా సత్యవతి, ఐఐఓఆర్ సంచాలకులు మాథూర్, రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సి. హెచ్. విద్యాసాగర్, ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ డాక్టర్ ఎస్.కె. రావు, పరిశోధనా సంచాలకులు డాక్టర్ మరాఠి బలరామ్, విశ్వవిద్యాలయ అధికారులు, శాస్త్రవేత్తలు, బోధనా సిబ్బంది, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తుక్కుగూడ మహంకాళి ఆలయంలో నవరాత్రి వేడుకల ఘన ముగింపు...!

అమ్మవారి కృపాకటాక్షం కోసం పోటీపడ్డ భక్తులు --- దొంత్రమోని కుటుంబానికి దక్కిన అదృష్టం

లక్ష యాభై వేలకు అమ్మవారి రూపాయల మాలను కైవసం చేసుకున్న శోభారాణి,సురేష్

మహేశ్వరం ప్రతినిధి క్రైమ్ మిర్రర్: రంగారెడ్డి జిల్లా: మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి.నవరాత్రి ఉత్సవాల చివరి రోజు సందర్భంగా అమ్మవారిని ఐశ్వర్య ప్రదాయిని,శక్తి స్వరూపిణి అయిన శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో అద్భుతంగా అలంకరించారు. బంగారు ఆభరణాలు, పూల మాలలతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచిన అమ్మవారికి అలంకరించిన రూపాయల దండల వేలం కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వహించింది. అమ్మవారి ఆశీస్సులు తమ కుటుంబంపై ఉండాలని భక్తులు పోటీపడి వేలంలో పాల్గొన్నారు. చివరకు గ్రామానికి చెందిన ప్రముఖ భక్తులు దొంత్రమోని శోభారాణి, సురేష్ ముదిరాజ్, సాయి కుటుంబ సభ్యులు రూ. 1,50,000 (లక్ష యాభై వేల రూపాయలు) వెచ్చించి ఆ పైసల దండలను కైవసం చేసుకున్నారు.అమ్మవారి పైసల దండలు దక్కడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని, అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా తమ కుటుంబంపై ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా తుక్కుగూడ నుండి విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి బయలుదేరిన భవానీ మాత దీక్షాపరులైన భక్తులకు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి ప్రవీణ్ శర్మ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రావిరాల చెరువుకట్ట ఉన్న నల్లపోచమ్మ ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనం...!

తొమ్మిది రోజుల్లో వివిధ అవతారాల్లో దర్శనమిచ్చిన అమ్మవారు





మహేశ్వరం ప్రతినిధి క్రైమ్ మిర్రర్: మహేశ్వరం మండలం రావిర్యాల గ్రామ చెరువుకట్ట కింద కొలువై ఉన్న శ్రీ నల్లపోచమ్మ తల్లి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో జరిగాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని ప్రతిరోజు ఒక అవతారంలో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. బాలా త్రిపుర సుందరి, గాయత్రి దేవి, అన్నపూర్ణా దేవి, లలితా త్రిపుర సుందరి, సరస్వతి దేవి, మహాలక్ష్మి దేవి, దుర్గా దేవి, మహిషాసుర మర్దిని, రాజరాజేశ్వరి దేవి అలంకారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చి అనుగ్రహించారు.ఈ సందర్భంగా అయిపోయిందిఆలయ అధ్యక్షులు దార గిరి మాట్లాడుతూ.. గ్రామస్తుల సహకారం, భక్తుల విరాళాలతో ప్రతి ఏటా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామంలో సుఖసంతోషాలు, పాడిపంటలు వర్ధిల్లాలని, భక్తుల కోరికలన్నీ నెరవేరాలని కోరుకుంటూ తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు.తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు, ఉత్సవాల విజయవంతానికి సహకరించిన దాతలకు, గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా గ్రామంపై ఉండాలని ఆకాంక్షించారు.ఉత్సవాలను నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులుదార గిరి,ఆలయ అధ్యక్షులు, దార నరసింహ,దార శ్రీరాములు,సలహాదారులు,దార చెన్నయ్య , ఉపాధ్యక్షులు,దార మహేందర్,ప్రధాన కార్యదర్శి,దార నరేందర్ ,కార్యనిర్వాహక అధ్యక్షులు, దార రాజేందర్,కార్యదర్శి, గాదె రామకృష్ణ ,కోశాధికారి తదితరులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

అమీన్‌పూర్‌లో వైభవంగా నవరాత్రి ఉత్సవాల ఊరేగింపు







ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి హాజరు

అమీన్‌పూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 22: అమీన్‌పూర్ డివిజన్‌లో మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన దేవి నవరాత్రి ఉత్సవాల ఊరేగింపు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. అమ్మవారి నామస్మరణలు, భక్తుల సందడి మధ్య ఊరేగింపు వైభవంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం నవరాత్రి ఉత్సవాల ఊరేగింపులో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అమీన్‌పూర్ డివిజన్‌లో నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని అన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమీన్‌పూర్ డివిజన్‌లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవాల నిర్వాహకులు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దళిత యువశక్తి యువజన సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నిక



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని బొంరెడ్డిపల్లి గ్రామంలో దళిత యువ శక్తి యువజన సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకోవడం జరిగింది.నూతన అధ్యక్షులుగా నల్లమల్ల మొగులయ్యను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది.ఉపాధ్యాక్షులు స్వామి, ప్రధాన కార్యదర్శిగా రాఘవేందర్,కోశాధికారిగా రమేష్,కార్యదర్శిగా బిచ్చయ్య,ప్రచార కార్యదర్శిగా నరేష్,గణేష్,గౌరవ అధ్యక్షులుగా రాంచంద్రయ్య,సంఘ సలహాదారులుగా మాజీ అధ్యక్షులు కృష్ణయ్య, నర్సిములులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో సంఘ సభ్యులు ప్రకాష్ అంజిలయ్య రాజు వెంకటయ్య చెన్నయ్య మొగులయ్య మురళి శ్రీను కృష్ణయ్య కృష్ణ సాయిలు గోపాల్,శ్రీను,నర్సిములు, అభి,బుగ్గయ్య,బంధ్యయ్య, తదితరులు పాల్గొన్నారు.

పండుగ సాయన్న జయంతి అధికారిక ప్రకటనపై నీలం మధు హర్షం

ముదిరాజుల చిరకాల కోరికలపై సీఎం సానుకూల ప్రకటన.. రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

దౌల్తాబాద్‌లో ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు





హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 22: పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం, ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏలో చేర్చే అంశంపై న్యాయ సలహా తీసుకుని, క్యాబినెట్‌లో చర్చించి సబ్‌కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం పట్ల మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతంలో పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని సీఎంకు బహూకరించారు. అక్టోబర్ 22, 2026 ముదిరాజుల చరిత్రలో నిలిచిపోయే రోజుగా గుర్తుండిపోతుందని నీలం మధు పేర్కొన్నారు. ముదిరాజుల చిరకాల ఆకాంక్షలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ముదిరాజుల హక్కుల సాధన కోసం భవిష్యత్తులోనూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రజాకార్లు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర మండలం దౌల్తాబాద్‌లో పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. దౌల్తాబాద్ చౌరస్తా నుంచి ఎస్ఎస్ఆర్ గార్డెన్స్ వరకు నిర్వాహకులు భారీ ర్యాలీ నిర్వహించి నీలం మధు ముదిరాజ్‌కు ఘనస్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ, రజాకార్లు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేదలు, అణగారిన వర్గాల ప్రజల ఆకలి తీర్చిన పోరాటయోధుడు పండుగ సాయన్న అని కొనియాడారు. ఆయన జీవితం బహుజన సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పండుగ సాయన్న ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజకీయ పార్టీలు వేరైనా ముదిరాజుల హక్కులు, అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఐక్యతతోనే సమాజానికి న్యాయం, హక్కుల సాధన సాధ్యమవుతాయని తెలిపారు. పలువురు నాయకుల పాల్గొనడం ఈ కార్యక్రమంలో డాక్టర్ గుండ్లపల్లి శ్రీనివాస్, కొల్లాపూర్ శ్రీనివాస్, మహేష్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు తలారి రాజేందర్, ఉపాధ్యక్షుడు అంబటి అర్జున్, సర్పంచులు రమేష్, సుజాత సత్యం, కృష్ణ, రాజు, శ్రీనివాస్, ప్రవీణ్, గోపాల్, ఉపసర్పంచ్ ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కరే కృష్ణ, జిల్లా మాజీ మత్స్యశాఖ చైర్మన్ గుణాల నర్సింలు, నాయకులు ఆంజనేయులు, పోచయ్య, మదారం రవి, యాదగిరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు. ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

మంచిర్యాలలో రవాణా సౌకర్యాల మెరుగుదలకు పెద్దపీట: ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు





మంచిర్యాల అక్టోబర్ 22 (క్రైమ్ మిర్రర్) : మంచిర్యాల నియోజకవర్గంలో రవాణా వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు రహదారుల విస్తరణ, వంతెనల నిర్మాణ పనులను వేగవంతం చేయనున్నట్లు మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు తెలిపారు. పట్టణంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన కూడలి మీదుగా ఆరు వరసల రహదారి నిర్మాణం, పాదం గుట్ట వైపు నాలుగు వరసల రహదారి విస్తరణతో పాటు, 100 అడుగుల వెడల్పుతో మరో నూతన రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా రెండు కొత్త వంతెనలను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు.

రాళ్లవాగు బ్రిడ్జి పరిశీలన -- ప్రత్యామ్నాయ మార్గానికి ఆదేశాలు

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాళ్లవాగు బ్రిడ్జి నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బ్రిడ్జి పనులు జరుగుతున్న సమయంలో ప్రజలకు, వాహనదారులకు రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే తాత్కాలికంగా మట్టి రోడ్డును ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజల సౌకర్యానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తూ, నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇటీవల నీటి ప్రవాహానికి దెబ్బతిన్న ప్రాంతంలోనూ పునర్నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, జిల్లా ఆర్ జి పి ఆర్ ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, తదితర కార్పొరేటర్లు, అధికారులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ నీటిని కర్ణాటక అక్రమంగా తరలిస్తోంది: శ్రీనివాస్ గౌడ్

ఆర్డీఎస్ ఆయకట్టుకు పది రోజులైనా తుంగభద్ర నీరు చేరలేదన్న శ్రీనివాస్ గౌడ్

వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్

రైతుల ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శ



తెలంగాణకు కేటాయించిన తుంగభద్ర జలాలను కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా తరలించుకుపోతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత శ్రీనివాస్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. తాగునీటి అవసరాల పేరుతో మన వాటా నీటిని కర్ణాటక మళ్లిస్తోందని, దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్ర రైతుల ప్రయోజనాలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. అక్టోబర్ 10 నుంచి 24 మధ్య కాలంలో సుమారు 3 టీఎంసీల నీటిని విడుదల చేయాలని తెలంగాణ నీటిపారుదల శాఖ తుంగభద్ర బోర్డును కోరినట్లు తెలిపారు. బోర్డు షెడ్యూల్ ప్రకారం నీటిని విడుదల చేసినా, పది రోజులు గడిచినా రాజోలిబండ మళ్లింపు పథకం (ఆర్డీఎస్) ఆయకట్టుకు నీరు చేరకపోవడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. గతంలో 1,500 క్యూసెక్కులు విడుదల చేస్తే మూడు రోజుల్లోనే ఆర్డీఎస్‌కు చేరేవని, ఇప్పుడు వారం దాటినా రాకపోవడం ఆందోళనకరమని అన్నారు. తెలంగాణకు రావాల్సిన నీటిని కర్ణాటక తమ ఎగువ ప్రాంతాల్లోనే మళ్లిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంపై తుంగభద్ర బోర్డు, రాష్ట్ర నీటిపారుదల శాఖ వెంటనే విచారణ జరపాలని కోరారు. ప్రతిరోజూ విడుదలవుతున్న నీటి పరిమాణం, వినియోగం, ఆర్డీఎస్‌కు వాస్తవంగా చేరుతున్న నీటి లెక్కలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష జరిపి, కర్ణాటక ప్రభుత్వంతో చర్చించాలని శ్రీనివాస్ గౌడ్ సూచించారు. రైతులకు హామీలు ఇవ్వడమే కానీ, చేతల్లో వారి ప్రయోజనాలను కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు.

సిరిసిల్ల జానపద జాతరకు కేటీఆర్‌కు ఆహ్వానం

సిరిసిల్లలో త్వరలో నిర్వహించనున్న 'జానపద జాతర' కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ను నిర్వాహకులు ఆహ్వానించారు. తెలంగాణ జానపద పరిశ్రమ ఆధ్వర్యంలో ఈ వేడుకను సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నారు. ఈ మేరకు తెలంగాణ జానపద పరిశ్రమ రాష్ట్ర అధ్యక్షుడు పత్తిపాటి రమణాకర్, ఇతర కార్యవర్గ సభ్యులతో కలిసి కేటీఆర్‌ను కలుసుకొని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ కళాకారులతో ఆత్మీయంగా ముచ్చటించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను, జానపద కళలను కాపాడటంలో కళాకారులు చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యంగా, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో జానపద కళాకారులు తమ పాటలు, ప్రదర్శనలతో ప్రజల్లో చైతన్యం నింపారని, మలిదశ ఉద్యమంలో వారి పాత్ర ఎంతో కీలకమని కేటీఆర్ గుర్తుచేశారు. ఈ జానపద జాతరలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి కళాకారులు పాల్గొని తమ కళలను ప్రదర్శించనుండటం అభినందనీయమన్నారు. తెలంగాణ గొప్ప జానపద వారసత్వాన్ని చాటిచెప్పే ఈ వేడుకల విజయవంతానికి తన పూర్తి సహకారం అందిస్తానని ఆయన నిర్వాహకులకు హామీ ఇచ్చారు.





పండుగ సాయన్న 174 వ జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయం

కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న 174 వి జయంతిని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధికారికంగా నిర్వహించడం అర్థించదగ్గ విషయం ఒక చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పండుగ సాయన్న జయంతిని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరికి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల గ్రామ సర్పంచ్ వార్వాళ్ళ అంజిలయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సేరి రామ్ రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు అడ్వకేట్ బాలముకుందాం, హరికృష్ణ, చంద్రలింగం, గండి లక్ష్మయ్య, గాదె మైపాల్ ముదిరాజ్, గుడాల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్, ఆయా గ్రామాల సర్పంచులు పీరంపల్లి సర్పంచ్ గడ్డ వెంకటయ్య, ఇప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ ఎర్రం పోటీ మల్లేష్, రాంపూర్ గ్రామ సర్పంచ్ చక్ర తిరుపతయ్య,దళిత యువ శక్తి యువజన సంఘం మండల కన్వీనర్ ఉప్పల అశోక్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హైడ్రాపై పోలీస్ అధికారి పాట.. పుట్టినరోజున ఆవిష్కరించిన కమిషనర్ ఏవీ రంగనాథ్

- హైదరాబాద్ నగరంపై రూపొందించిన అవగాహన గీతం విడుదల
- హైడ్రా రాకతో నగరంలో వచ్చిన మార్పును వివరిస్తూ పాట
- ఈ గీతాన్ని ఆలపించిన రాంగోపాల్‌పేట సీఐ బోడసింగి సురేశ్ కుమార్
- కమిషనర్ ఏవీ రంగనాథ్ తన పుట్టినరోజున ఈ పాటను ఆవిష్కరించారు
- సీఐ సురేశ్ కుమార్ ప్రయత్నాన్ని కమిషనర్ అభినందించిన వైనం

విధి నిర్వహణలో బాధ్యతగా ఉంటూనే, తనలోని కళతో సామాజిక చైతన్యానికి పాటుపడుతున్నారు రాంగోపాల్‌పేట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బోడసింగి సురేశ్ కుమార్. హైదరాబాద్ నగరంలో 'హైడ్రా' రాకతో వచ్చిన మార్పును వివరిస్తూ ఆయన ఆలపించిన ఓ ప్రత్యేక గీతాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం ఆవిష్కరించారు. కమిషనర్ రంగనాథ్ జన్మదినం సందర్భంగా ఆయన చేతుల మీదుగా ఈ పాటను విడుదల చేయడం విశేషం. గతంలో హైదరాబాద్ నగరం ఎలా ఉండేది, ఆక్రమణల వల్ల వరదలతో ఎలా మునిగిపోయేది, ప్లాస్టిక్ వ్యర్థాలతో డ్రైనేజీ కాలువలు ఎలా పూడుకుపోయాయో ఈ పాటలో వివరించారు. హైడ్రా వచ్చిన తర్వాత నగరం ఎలా సురక్షితంగా మారిందనే అంశాన్ని సురేశ్ కుమార్ తన గాత్రంతో ఆకట్టుకునేలా ప్రస్తావించారు. సురేశ్ కడారి రాసిన ఈ పాటకు కల్యాణ్ కీస్ సంగీతం అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ, సీఐ సురేశ్ కుమార్ ప్రయత్నాన్ని అభినందించారు. విధులను నిర్వర్తిస్తూనే, పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం ప్రశంసనీయమని అన్నారు. ఇటీవల గణేశ్ ఉత్సవాల సమయంలో డీజే సౌండ్స్‌పై సురేశ్ కుమార్ పాడిన పాట మంచి అవగాహన కల్పించిందని గుర్తుచేశారు. గతేడాది కూడా కమిషనర్ రంగనాథ్ పుట్టినరోజున వలస బతుకులపై సురేశ్ కుమార్ ఓ పాటను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరోసారి నగర సమస్యపై తన గళాన్ని వినిపించి అందరి మన్ననలు పొందుతున్నారు.

హైదరాబాద్‌లో ఫార్చ్యూనర్ బీభత్సం..

- ముందున్న కారును ఢీకొట్టడంతో ఇద్దరికి గాయాలు
- హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం
- అతివేగంతో వచ్చి కారును ఢీకొట్టిన ఫార్చ్యూనర్
- విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో ఫార్చ్యూనర్‌పైనే విరిగిపడ్డ స్తంభం

హైదరాబాద్ నగర శివారులోని పీర్జాదిగూడలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. అతివేగంతో దూసుకొచ్చిన ఓ టయోటా ఫార్చ్యూనర్ కారు, తన ముందు వెళుతున్న మరో కారును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ముందున్న కారు బోల్తా పడగా, అదుపుతప్పిన ఫార్చ్యూనర్ రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఆ ధాటికి విద్యుత్ స్తంభం విరిగి నేరుగా వాహనంపైనే పడటంతో కారు తీవ్రంగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పిల్లర్ నంబర్ 57 సమీపంలోని ఒక పెట్రోల్ బంక్ వద్ద గురువారం ఉదయం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఫార్చ్యూనర్ కారు వెనుక నుంచి అతివేగంతో వచ్చి ఢీకొట్టడంతో, ముందున్న వాహనం అదుపుతప్పి పల్టీలు కొడుతూ రోడ్డు డివైడర్ వైపు దూసుకెళ్లింది. అదే సమయంలో ఫార్చ్యూనర్ వాహనం రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు స్తంభం విరిగి ఫార్చ్యూనర్ ముందు భాగంపై పడటంతో వాహనం నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో వాహనాల్లో ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ది డర్టీ పిక్చర్ సీక్వెల్... ఈ సారి సిల్క్ స్మిత స్టోరీ కాదు..!



బాలీవుడ్ భామ విద్యాబాలన్ నటించిన సూపర్ హిట్ అండ్ బోల్డ్ మూవీ ది డర్టీ పిక్చర్. ఈ మూవీ ఆమె కెరీర్‌లో ఎప్పటికీ గుర్తుండిపోతుంది. 2011లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ చిత్రాని టాలీవుడ్ నటి సిల్క్ స్మిత జీవితం ఆధారంగా తెరకెక్కించారు. తాజాగా ఈ మూవీకి సీక్వెల్ రానుందని నిర్మాత ఏక్తా కపూర్ ప్రకటించారు. దాదాపు 15 ఏళ్ల తర్వాత ఈ మూవీ సీక్వెల్‌ను అనౌన్స్ చేయడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. గతంలో రిలీజైన ది డర్టీ పిక్చర్ సినిమాలో సిల్క్ స్మిత జీవితంతో ప్రేరణ పొందిన కథ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈసారి లీడ్ రోల్ ఎవరు చేస్తారనే విషయాన్ని వెల్లడించలేదు. విద్యాబాలన్ ఈ పాత్రను మరోసారి చేస్తుందా? లేదంటే కొత్త వారిని తీసుకుంటారా? అనే విషయం తెలియాల్సి ఉంది. ఈ మూవీ కూడా ఒక వ్యక్తి జీవితం చుట్టూనే తిరుగుతుందని ఏక్తా కపూర్ తెలిపింది. కానీ అయితే ఆ వ్యక్తి ఎవరో మాత్రం ఆమె వెల్లడించలేదు. ఏక్తా కపూర్ మాట్లాడుతూ..'నేను చేస్తున్న చాలా పెద్ద సినిమాలలో 'ది డర్టీ పిక్చర్ 2'ఒకటి. దాదాపు 15 సంవత్సరాల తర్వాత ప్లాన్ చేస్తున్నా. 'ది డర్టీ పిక్చర్' సిల్క్ స్మిత జీవితంపై తీశాం. నేను ఆమెను ఎప్పుడూ బాధితురాలిగా చూడలేదు. నేను ఆమెను తన లైంగికతను ఆస్వాదించే వ్యక్తిగా చూశా. అందుకే ఆ సినిమా చాలా బాగా ఆడింది." అని అన్నారు. కాగా.. ది డర్టీ పిక్చర్' చిత్రంలో విద్యా బాలన్, నసీరుద్దీన్ షా, ఇమ్రాన్ హష్మీ, తుషార్ కపూర్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రంలో తన నటనకు గాను విద్యా బాలన్ ఉత్తమ నటిగా జాతీయ చలనచిత్ర పురస్కారాన్ని గెలుచుకున్నారు. కాగా.. టాలీవుడ్ నటి, ఐటమ్ సాంగ్స్ ఫేమ్ సిల్క్ స్మిత తన 18 ఏళ్ల కెరీర్‌లో 450కి పైగా చిత్రాలలో నటించారు.

జై హనుమాన్‌లో...



'జై హనుమాన్' సినిమాలో మమితా బైజు నటించనున్నారనే టాక్ వినిపిస్తోంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా రూపొందుతున్న సినిమా 'జై హనుమాన్'. రిషబ్ శెట్టి హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలోని ఓ లీడ్ క్యారెక్టర్‌లో రానా నటిస్తున్నారని తెలిసింది. తాజాగా మరో లీడ్ క్యారెక్టర్‌లో మమితా బైజు నటిస్తున్నారని, ఆమె షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నారని సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది రిలీజ్ కానుంది. ఇక ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జా హీరోగా నటించిన సూపర్‌హిట్ సినిమా 'హను మాన్'కు సీక్వెల్‌గా 'జై హనుమాన్' రూపొందుతున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే... 'ప్రేమలు, విశ్వనాథ్ అండ్ సన్స్' వంటి చిత్రాలతో మమితా బైజు తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే.


నాకు దేవుడు ఇచ్చిన వరం ఈ సినిమా: ఆనంది



"గరివిడి లక్ష్మి' సినిమా ట్రైలర్ లాంచ్ వేడుకలో చేసిన కళా ప్రదర్శన చాలా ఆకట్టుకుంది. ఈ పాటలు వింటుంటే నా బాల్యం గుర్తుకొచ్చింది. ఈ చిత్రానికి మంచి పేరొస్తుందని నమ్ముతున్నాను" అని అడివి శేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి చెందిన ప్రముఖ జానపద గాయని గరివిడి లక్ష్మి జీవితం ఆధారంగా రూపొందిన సినిమా 'గరివిడి లక్ష్మి'. గరివిడి లక్ష్మి పాత్రలో ఆనంది నటించారు. గౌరీ నాయుడు జమ్ము దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 17న విడుదల కానుంది. ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు హీరో అడివి శేష్, దర్శకులు బాబీ కొల్లి, హరీష్ శంకర్, మారుతి అతిథులుగా హాజరయ్యారు. "ఈ సినిమా నాకు దేవుడు ఇచ్చిన వరం" అన్నారు ఆనంది. "గరివిడి లక్ష్మి' మాకు ప్రత్యేకమైన సినిమా" అని చెప్పారు కృతీ ప్రసాద్. "గరివిడి లక్ష్మి' పాత్రకు ఆనంది సరైన ఎంపిక అనిపించింది" అని చెపారు విశ్వప్రసాద్. "మా గరివిడి లక్ష్మి మీతో (ప్రేక్షకులు) పాడిస్తుంది... ఆడిస్తుంది... నవ్విస్తుంది... కన్నీళ్లు పెట్టిస్తుంది" అని చె??పారు గౌరీ నాయుడు. "ఇందులో స్పెషల్ రోల్ చేశాను" అన్నారు రాగ్ మయూర్. సంగీత దర్శకుడు చరణ్ అర్జున్, నటుడు వీకే నరేష్ తదితరులు ?ల్గొన్నారు.

ఇది రాముడి యుగానికి ఆరంభం

రామాయణం ఆధారంగా నితీష్ తివారి దర్శకత్వంలో రూపొందుతున్న హిందీ సినిమా 'రామాయణ'. ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, లక్ష్మణుడిగా రవి దుబే, హనుమంతుడిగా సన్నీ డియోల్, రావణుడిగా యశ్ నటించారు. 'రామాయణ పార్ట్ 1'ని ఈ నవంబరు 5న రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించి, కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. దసరా నవరాత్రులు తొలి రోజును పురస్కరించుకుని, 'యే రామ్ కే యుగ్ కా ఆరంభ్ హై' (ఇది రాముడి యుగానికి ఆరంభం) అనే క్యాప్షన్‌తో ఆదివారం 'రామాయణ' తొలి భాగం విడుదల తేదీని తెలి పారు మేకర్స్. మలి భాగం వచ్చే ఏడాది దీ పావళి సందర్భంగా రిలీజ్ కానుంది. "నవంబరు 5 నుంచి 'రామాయణ' తొలి భాగం ప్రపంచవ్యాప్తంగా అన్ని ప్రీమియం ఫార్మాట్స్‌లో రిలీజ్ కానుంది. భారత్‌లో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం, హిందీ భాషల్లో రిలీజ్ చేస్తున్నాం. ఐమ్యాక్స్ ఫార్మాట్‌లోనూ ఈ సినిమా ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది. భారతదేశం మినహా ప్రపంచవ్యాప్తంగా 'రామాయణ' తొలి భాగాన్ని సోనీ పిక్చర్స్ సంస్థ రిలీజ్ చేస్తోంది. హిందీలో ధర్మ ప్రొడక్షన్స్ సంస్థ పంపిణీ చేస్తోంది" అని యూనిట్ పేర్కొంది. నమిత్ మల్హోత్రా, యశ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: హన్స్ జిమ్మర్, ఏఆర్ రెహమాన్.



వారణాసిలో మరో సర్‌ప్రైజ్..

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న వారణాసిపై రోజురోజుకూ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేవలం తెలుగు ప్రేక్షకుల కోసమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో విపరీతమైన ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. రాజమౌళి గత చిత్రాలైన బాహుబలి, ఆర్ఆర్ఆర్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. అయితే వారణాసి విషయంలో మాత్రం ఆయన మరింత భారీగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. కథ, విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు, ప్రపంచ నిర్మాణం ఇలా ప్రతి అంశంలోనూ కొత్త అనుభూతిని అందించేలా సినిమాను తీర్చిదిద్దుతున్నారని టాక్. ఇక తాజాగా ఈ సినిమాకు సంబంధించి మరో ఆసక్తికరమైన విషయం సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. వారణాసిలోని కొన్ని కీలక సన్నివేశాల కోసం ప్రత్యేకమైన భాషను, లిపిని రూపొందించినట్లు సమాచారం.కథలోని ఒక ప్రత్యేక ప్రపంచాన్ని మరింత సహజంగా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగించేలా చూపించేందుకు ఈ కొత్త భాషను ఉపయోగించనున్నారనే ప్రచారం జరుగుతోంది.





ట్రయల్ స్టార్ట్

సత్యదేవ్, రమ్యకృష్ణ, ఫరియా అబ్దుల్లా ప్రధాన పాత్రల్లో 'ట్రయల్ అండ్ ఎర్రర్' సిరీస్ ఆరంభమైంది. కమల్‌హాసన్‌తో 'చీకటి రాజ్యం' వంటి థ్రిల్లర్ చిత్రానికి దర్శకత్వం వహించిన రాజేష్ సెల్వ ఈ సిరీస్‌ను తెరకెక్కిస్తున్నారు. శరత్ మరార్ నిర్మిస్తున్న ఈ సిరీస్ ఆదివారం పూజా కార్యక్రమాలతో ఆరంభమైంది. ఈ వేడుకకు నిర్మాత అల్లు అరవింద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "ఈ సిరీస్‌లో సత్యదేవ్ ఛాలెంజింగ్ క్యారెక్టర్ చేస్తున్నారు. రమ్యకృష్ణ కీలక పాత్రలో కనిపిస్తారు. తనదైన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆమె ఈ కథకు మరింత బలం చేకూర్చుతారు. ఫరియా అబ్దుల్లా పాత్ర మరో ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది" అని దర్శక--నిర్మాతలు తెలి పారు. ఇంకా ఈ సిరీస్‌లో విరాజ్ అశ్విన్, చైతన్య కృష్ణ, వర్ష బొల్లమ్మ, యశ్ పూరి, సంపత్ రాజ్, సుబ్బరాజు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.